www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

SCAN ME

విలేకరులు కావలెను:



వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాల బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

సెల్: 9985389183, 7386949183

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 158 | శుక్రవారం | 04, ఏప్రిల్ 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥

## బిసి రిజర్వేషన్ల కోసం పోరాడుతాం

◆ రాష్ట్ర కాంగ్రెస్ నేతలకు రాహుల్ హామీ



**న్యూఢిల్లీ,ఏప్రిల్3(వార్త వేదిక సూర్య):** బీసీ రిజర్వేషన్ల కోసం పార్లమెంటులో కొట్లాడుతామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. గురువారం పార్లమెంట్‌లో అగ్రనేతలు సోనియా,రాహుల్ ను రాష్ట్ర కాంగ్రెస్ నాయకుల బృందం కలిసింది. బుధవారం జంతర్ మంతర్ లో బీసీ రిజర్వేషన్ల ధర్నా వివరాలను పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు, విప్ ఆది శ్రీనివాస్ కాంగ్రెస్ అగ్రనేతలకు వివరించారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్ల విషయంలో అనుసరిస్తున్న వైఖరిని ప్రజల్లోకి

మిగతా 2లో..

## రైల్‌రోకో కేసు కొట్టివేత

● కేసీఆర్‌కు హైకోర్టులో ఊరట



**హైదరాబాద్,ఏప్రిల్3(వార్త వేదిక సూర్య):** బిఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు హైకోర్టులో ఊరట లభించింది. 2011లో నమోదైన రైల్‌రోకో కేసును ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. తెలంగాణ ఉద్యమ సమయంలో 2011 ఆగస్టు 15న సికింద్రాబాద్‌లో రైల్‌రోకో నిర్వహించారు. ఈ క్రమంలో పలువురిని పోలీసులు అరెస్టు చేశారు. నిందితులు చెప్పిన వాంగ్మూలం ఆధారంగా కేసీఆర్‌ను 13వ నిందితుడిగా రైల్వే పోలీసులు చేర్చారు. ఈ మేరకు ప్రజాప్రతినిధుల కోర్టులో పోలీసులు అభియోగపత్రం దాఖలు చేశారు. ఈ కేసు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న నేపథ్యంలో..

మిగతా 2లో..

## రాష్ట్రంలో పలుచోట్ల వర్షం

- ఉరుములు,మెరుపులతో భారీ వాన
- పాలమూరు జిల్లాలో పిడుగుపాటుకు ఇద్దరు మృతి
- హైదరాబాద్‌లో భారీ వర్షంతో పలు ప్రాంతాలు జలమయం
- ట్రాఫిక్ జామ్‌లతో వాహనదారుల ఇక్కట్లు
- అధికారులను అప్రమత్తంచేసిన సిఎం రేవంత్
- నగరంలో తక్షణ చర్యలు చేపట్టాలన్న మంత్రి పొన్నం



**హైదరాబాద్,ఏప్రిల్3(వార్త వేదిక సూర్య):** రాష్ట్రంలోని పలు జిల్లాలో పిడుగులు, మెరుపు లతో అకాల వర్షం కురిసింది. మహబూబ్‌నగర్ జిల్లాలో పిడుగుపడి ఇద్దరు మృతి చెందగా

మిగతా 2లో..



# ఆ భూముల్లో ఎలాంటి పనులు చేపట్టొద్దు

- చట్టాన్ని చేతుల్లోకి ఎలా తీసుకుంటారు?
- చెట్లు కొట్టేసే ముందు సీఈసీ అనుమతి తీసుకున్నారా?
- ఇది చాలా తీవ్రమైన అంశం
- ప్రతివాదిగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి
- ఎలాంటి ఉల్లంఘనలు జరిగినా, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిదే వ్యక్తిగత బాధ్యత
- 16న తదుపరి విచారణ
- హెచ్‌సియు భూములపై రేవంత్ సర్కారుకు 'సుప్రీం' తలంటు
- సర్కారు చర్యలపై ఘాటు వ్యాఖ్యలు చేసిన ధర్మాసనం
- సుప్రీం ఆదేశాలతో సంకటంలో రేవంత్ సర్కార్

**ఢిల్లీ,(వార్త వేదిక సూర్య):** కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో ప్రజలు, పర్యావరణ ప్రేమికులు, ప్రతిపక్షాల ఆందోళనను బేఖాతరు చేస్తూ రేవంత్‌రెడ్డి సర్కారు ప్రదర్శించిన అత్యుత్సాహంపై సుప్రీంకోర్టు ధర్మాసనం తలంటింది. చెట్లు కొట్టేసేందుకు సీఈసీ అనుమతి తీసుకున్నారా? చట్టాన్ని ఎలా చేతుల్లోకి తీసుకుంటారు? అక్కడ ఎలాంటి పనులు చేపట్టవద్దు. ఒకవేళ మా ఆదేశాలు ఉల్లంఘిస్తే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిదే బాధ్యత. ఆమెను కూడా కేసులో ప్రతివాదిగా చేర్చండి. మూడురోజుల్లో వందల ఎకరాల చెట్లు కొట్టేయడం సామాన్య విషయం కాదు. ఇది తీవ్రమైన అంశమని అక్షింతలు వేసింది. సుప్రీంకోర్టు ధర్మాసనం వ్యాఖ్యలు రేవంత్‌రెడ్డి సర్కారు నైతికంగా అప్రతిష్ఠపాలు చేసింది.

కంచ గచ్చిబౌలి భూముల విషయంలో హైకోర్టు రిజిస్ట్రార్ మధ్యంతర నివేదికను సుప్రీంకోర్టుకు పంపింది. ఈ నివేదికను పరిశీలించిన అనంతరం కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ చర్యలు అన్నీ నిలిపి వేయాలంటూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. మూడ్రోజుల వ్యవధిలో వంద ఎకరాల్లో చెట్లు కొట్టేయడం మామూలు విషయం కాదని ధర్మాసనం అభిప్రాయపడింది. సుమోటాగా కేసు స్వీకరించిన ధర్మాసనం, ఆ భూముల్లో ఎలాంటి పనులు చేపట్టొదంటూ స్టే విధించింది. తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకూ తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది.రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ప్రతివాదిగా కోర్టు చేర్చింది. అత్యవసరంగా కార్యకలాపాలు చేపట్టాల్సిన అవసరం ఏంటని సుప్రీంకోర్టు ప్రశ్నించింది.తమ ప్రశ్నలకు సీఎస్ సమాధానం చెప్పాలని కోర్టు ఆదేశించింది.

మిగతా 2లో..



# బీఆర్ఎస్ రజతోత్సవ సభపై నేతలతో కేసీఆర్ భేటీ

**ఎర్రవెల్లి,ఏప్రిల్ 3(వార్త వేదిక సూర్య):** భారత రాష్ట్ర సమితి (బి.ఆర్.ఎస్) రజతోత్సవ కార్యక్రమాల నేపథ్యంలో గురువారం పార్టీ అధినేత కేసీఆర్ ఎర్రవెల్లి నివాసంలో కరీం నగర్ , ఆదిలాబాద్ జిల్లాల పార్టీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది . ఈ నెల 27 న వరంగల్ లో జరగనున్న బహిరంగ సభ, పార్టీ రజతోత్సవ కార్య క్రమాల నిర్వహణ అంశంపై సమావేశంలో చర్చిం చారు. పలు అంశాలపై బి.ఆర్.ఎస్ అధినేత కేసీఆర్ రెండు జిల్లాల ముఖ్య నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ ఎంపీలు బోయినపల్లి వినోద్ కుమార్ , జోగినపల్లి సంతోష్ కుమార్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ , పార్టీ రాష్ట్ర నాయకులు ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ , ఎమ్మెల్సీ ఎల్.రమణ, ఎమ్మెల్యేలు డా. కల్వకుంట్ల సంజయ్, పాడి కౌశిక్ రెడ్డి , అనిల్ జాదవ్, కోవా లక్ష్మి, పార్టీ జిల్లా అధ్యక్షులు జీవీ రామకృష్ణారావు (కరీంనగర్), తోట ఆగయ్య (సిరిసిల్ల), జోగు రామన్న (ఆదిలాబాద్), బాల్క సుమన్ (మంచిర్యాల), మాజీ ఎమ్మెల్యేలు వొడితెల సతీష్ కుమార్ , రసమయి బాల కిషన్ , సుంకె రవి శంకర్, దాసరి మనోహర్ రెడ్డి, కోరుకంటి చందర్, పుట్టా మధు, కల్వకుంట్ల విద్యాసాగర రావు , నడిపెల్లి దివాకర్ రావు , దుర్గం చిన్నయ్య , పార్టీ రాష్ట్ర నాయకులు కల్వకుంట్ల వంశీధర్ రావు , పార్టీ జిల్లాల నాయకులు దావా వసంత , చల్మెడ లక్ష్మీ నరసింహారావు , జాన్సన్ నాయక్ , రామకృష్ణా రెడ్డి, రమాదేవి, శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు .

## ఏపీలో ముస్లింలకు రిజర్వేషన్లు తొలగించే దమ్ముందా?

- ఢిల్లీ, మహారాష్ట్రలో రిజర్వేషన్లు లేవా? అది రద్దు చేసే దమ్ముందా?
- మీరు కూటమిలో ఉన్న ప్రభుత్వం దగ్గర రిజర్వేషన్లు తొలగించి ఇక్కడికి రండి
- ఉదయం లేస్తే మతం..ఎన్నికలస్తే మతం
- బండి.. ఆ మాటను కేంద్రంతో చెప్పించండి
- 24 గంటల్లో బీసీ రిజర్వేషన్లు అమలుచేస్తాం
- 10 శాతం ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లలో ముస్లింలను కాదని రిజర్వేషన్లు అమలు చేస్తున్నారా?
- బీసీ ఎమ్మెల్యేలతో కలిసి మీడియా సమావేశంలో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్
- బీజేపీని కడిగేసిన పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్, మంత్రి పొన్నం

**ఢిల్లీ, (వార్త వేదిక సూర్య):** బండి సంజయ్ బీసీ రిజర్వేషన్లు రాష్ట్రమే చేసుకోవచ్చు అని చెప్తున్నారు. మీరు కేంద్ర మంత్రిగా రాష్ట్రమే చేసుకోవచ్చు అని చెప్తే ఒక నిమిషంలో అమలు చేసి చూపిస్తాం. బలహీన వర్గాల శాఖ మంత్రిగా కేంద్ర మంత్రి బండి సంజయ్ రిక్వెస్ట్ చేస్తున్న. మీరు రాష్ట్రమే బీసీ రిజర్వేషన్లు పెంచు కోవచ్చు అని అన్న మాటలకు అనుగుణంగా, కేంద్రం నుండి ఒక మాట ఇస్తే 24 గంటల్లో మా ప్రభుత్వం దానిని అమలు చేసి చూపెడుతుంది. ఇద్దరు కేంద్ర మంత్రులు బండి సంజయ్,

మిగతా 2లో..

## సుప్రీం ఆదేశాలను పాటిస్తాం

- స్పష్టం చేసిన మంత్రులు

**హైదరాబాద్, ఏప్రిల్ 3 (వార్త వేదిక సూర్య):** సుప్రీంత ఆదేశాల మేరకు నడుచుకుంటామని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు కంచ గచ్చిబౌలి భూములపై డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, ఐటీ–, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుల సంయుక్త ప్రకటన చేశారు. కంచ గచ్చిబౌలి భూములపై సుప్రీంకోర్టు కోర్టు ఆదేశాలను పాటిస్తామని తెలిపారు. సర్వోన్నత న్యాయస్థానం కోరిన సమాచారాన్ని గడువులోపు పంపిస్తామని



వెల్లడించారు. సుప్రీంకోర్టుపై రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తి విశ్వాసం ఉందని న్యాయం గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థులపై కఠినంగా వ్యవహరించవద్దని అదనపు డీజీ సైబరాబాద్ కమిషనర్లను మంత్రులు ఆదేశించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని 400 ఎకరాలను తెలంగాణ ప్రభుత్వం వేలం వేయడాన్ని నిరసిస్తూ విద్యార్థిలోకం

మిగతా 2లో..



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



## దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందించాలి

**శ్రీ కుమారస్వామి చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ ఆడికే మహేందర్**

మైలర్‌దేవ్‌పల్లి, 03 ఏప్రిల్ (వార్త నివేదిక సూర్య): తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను మైలర్ దేవ్ పల్లి డివిజన్ లక్ష్మి గూడ లో గురువారం ఘనంగా నిర్వహించారు అయిన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.లక్ష్మి గూడ శ్రీ కుమారస్వామి చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ ఆడికే మహేందర్ మాట్లాడుతూ భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన యోధుడు కొమురయ్య అని కీర్తించారు. దొడ్డి కొమరయ్య పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

## నేటి యువత కళ్యాణ్‌ని స్ఫూర్తిగా తీసుకోవాలి: అందెల

**గ్రూప్-1లో 173వ ర్యాంకు సాధించిన కళ్యాణ్‌ను ప్రశంసించిన అందెల శ్రీరాములు యాదవ్**

మహేశ్వరం (వార్త వేదిక సూర్య): మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ గ్రీన్ హోమ్స్ కాలనీకి చెందినటువంటి ముద్దగోని కళ్యాణ్ గౌడ్ ఇటీవల విడుదలైనటువంటి గ్రూప్-1 ఫలితాల్లో 173 వ ర్యాంకు సాధించిన నేపథ్యంలో ఈరోజు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్,ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీరాములు కళ్యాణ్ ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపి



అభినందించారు. అనంతరం శ్రీరాములు, మాట్లాడుతూ నేటి యువత కళ్యాణ్ ను స్ఫూర్తిగా తీసుకోవాలని అనుకున్న లక్ష్యాన్ని సాధించేవరకు విశ్రమించకుండా కృషి చేయాలని తద్వారా కష్టానికి తగ్గ ఫలితం దక్కుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రామిడి వీరకర్ణ రెడ్డి, రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, స్థానిక మాజీ కార్పొరేటర్లు, నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, గూడెపు ఇంద్రసేన, రామోజీ అమిత శ్రీశైలం చారి, సహకార బ్యాంక్ డైరెక్టర్ పెత్తుల పుల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఏనుగు రామ్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు నిమ్మల రవికాంత్ గౌడ్, తోట అరేందర్ రెడ్డి, జనగే శ్రీశైలం యాదవ్, యాతం వెంకటేష్ యాదవ్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఆ భూముల్లో ఎలాంటి పనులు చేపట్టొద్దు

(మొదటి పేజీ తరువాయి)

ఇది చాలా తీవ్రమైన అంశం అని జస్టిస్ గవాయ్ ధర్మాసనం పేర్కొంది. అఫిడవిట్ దాఖలు చేయాలని కోర్టు రాష్ట్ర ప్రభు త్వాన్ని ఆదేశించింది. ఈ నెల 16న తదుపరి విచారణ చేపట్టనుంది. చట్టాన్ని చేతుల్లోకి ఎలా తీసుకుంటారంటూ తెలంగాణ ప్రభుత్వాన్ని జస్టిస్ గవాయ్ ధర్మాసనం ప్రశ్నించింది. ఇది చాలా తీవ్రమైన అంశమని మండిపడింది.తెలంగాణ ప్రభుత్వం గత నెల 15న నియమించిన కమిటీలోని అధికారులు సైతం సమాధానం చెప్పాలని హుకుం జారీ చేసింది. ఎలాంటి ఉల్లంఘనలు జరిగినా, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వ్యక్తిగత బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. ఒకవేళ ఇది అటవీ ప్రాంతం కాకపోయినా, చెట్లు కొట్టేసే ముందు సీఈసీ అనుమతి తీసుకున్నారా? అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. హైకోర్టు రిజిస్ట్రార్ పంపిన నివేదికలోని ఫొటోలు చూసి అక్కడి పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చని చెప్పింది. వందల కొద్దీ యంత్రాలు మోహరించాల్సిన అగత్యం ఏంటో అర్థం కావడం లేదని జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు.

భూముల వ్యవహారంపై హైకోర్టులో గురువారం మరోసారి విచారణ జరిగిన సంగతి తెలిసిందే. 400 ఎకరాల్లో చెట్ల నరికివేత పనులు ఆపాలని దాఖలైన పిటిషన్లపై హైకోర్టు స్టే విధిస్తూ, ఉత్తర్వులు జారీ చేసింది. కేసు విచారణను ఈ నెల 7వ తేదీకి వాయిదా వేసింది. అప్పటి వరకు ఆ భూముల్లో ఎలాంటి పనులు చేపట్టొద్దని ఆదేశించిన కోర్టు.. అప్పటిలోగా కౌంటర్ దాఖలు చేయాలని సూచించింది. హైకోర్టులో దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాలపై కౌంటర్ దాఖలు చేసేందుకు ఏజీ హైకోర్టును గడువు కోరారు.

## సుప్రీం ఆదేశాలను పాటిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

నిరసన వ్యక్తం చేస్తుంది. ఈ నేపథ్యంలో కంచ గచ్చిబౌలి ఐఈ÷ఖ భూముల విషయంలో సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఐ-ష.. కంచ గచ్చిబౌలి స్థలాల్లో ఎలాంటి పనులు చేయొద్దని ప్రభుత్వాన్ని హెచ్చరించింది. వెంటనే పనులన్నీ ఆపేయాలని.. హైకోర్ట్ రిజిస్టర్ ఇచ్చిన నివేదికలో చాలా కీలక అంశాలు ఉన్నాయని సుప్రీంకోర్టు తెలిపింది. ప్రభుత్వం నెల రోజుల్లో నిపుణుల కమిటీ- వెయ్యాలని ఆదేశించింది.

6 నెల్లలోపు కమిటీ నివేదిక ఇవ్వాలని సూచించింది. ఫారెస్ట్ ను నాశనం చేసే కార్యక్రమం జరుగుతోంది. చెట్లు.. నెమళ్ళు.. పక్షులు.. వన్య ప్రాణులు ఉన్నాయి. వంద ఎకరాలను ఎలా కొట్టేశారు. ఎలాంటి ఉల్లంఘనలు జరిగినా సీఎస్ బాధ్యత వహించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ మేరకు మంత్రులు స్పందించారు. సుప్రీం ఆదేశాలు పాటిస్తామని అన్నారు.

# ఘనంగా దొడ్డి కొమురయ్య 98 జయంతి వేడుకలు

**- ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**

మహేశ్వరం (వార్త వేదిక సూర్య): మహేశ్వరం మండల కేంద్రంలో దొడ్డి కొమురయ్య జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి, మాట్లాడుతూ.తెలంగాణ సాయుధ రైతంగ పోరాటంలో భాగంగా కొందరి చేతిలో ఉన్న వేలాది ఎకరాల భూమిని వారి చేతిలో నుంచి విముక్తి కల్పించి పేదలకు పంచిన పోరాటయోధుడు దొడ్డి కొమురయ్య అని కొనియాడారు. భూమి కోసం భుక్తి కోసం బానిస బతుకుల విముక్తి కోసం సాయుధ పోరాటం చేసి అమరుడైన దొడ్డి కొమురయ్య ఆశయాలను ముందుకు తీసుకొని పోవాలని అందుకోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఆయన చేసిన సేవలు చిరస్థాయిగా నిలుస్తాయని అన్నారు. దొడ్డి కొమురయ్య త్యాగం చిరస్మరణీయం.సాయుధ పోరాట కాలపు తొలి అమరుడు దొడ్డి కొమురయ్య త్యాగం చిరస్మరణీయమని మాజీమంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు.తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జయంతిని పురస్కరించుకుని మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డి వారి త్యాగాలను స్మరించుకున్నారు దొడ్డి కొమురయ్య అమరత్వం అందించిన చైతన్య స్ఫూర్తి మలి దశ తెలంగాణ ఉద్యమంలోనూ కొనసాగిందని



అన్నారు.ఈ కార్యక్రమంలో కురుమ సంఘం అధ్యక్షుడు పోల్కం బాలయ్య. రాష్ట్ర ఉపాధ్యక్షులు సదానందం కురుమ. పెంటల రాయప్ప కురుమ. గుత్తి పాండు కురుమ . కుండె వెంకటేష్ కురుమ. పి అంజయ్య యాదవ్ . కే చంద్రయ్య ముదిరాజ్ . భాస్కర్ కురుమ. గుత్తి సురేష్ కురుమ. మిదింటి యాదగిరి కురుమ . ఎం బాలరాజ్ కురుమ . పోల్కం కిష్టయ్య కురుమ. పోల్కం రవి కురుమ కురువ సంఘం కమిటీ సభ్యులు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో ముస్లింలకు రిజర్వేషన్లు తొలగించే దమ్ముందా?

(మొదటి పేజీ తరువాయి)

కిషన్ రెడ్డి ఎంపీలు అరవింద్, లక్ష్మణ్, ఈటెల రాజేందర్ తెలంగాణ నుండి ఉన్నారు. ముస్లింలకు సంబంధించి రిజర్వేషన్లు వర్తించద్దు అని బీజేపీ అనుకుంటే, మీరు అమలు చేస్తున్న ఈడబ్ల్యుఎస్ 10 శాతం రిజర్వేషన్లలో ముస్లింలు కూడా ఉన్నారు కదా? మీరే 10 శాతం ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లలో ముస్లింలను కాదని రిజర్వేషన్లు అమలు చేస్తున్నారా ?దాని గురించి బీజేపీ నేతలు ఎందుకు మాట్లాడడం లేదు?

మీరు ఆంధ్రప్రదేశ్‌లో టిడిపితో పొత్తు ఉన్న ప్రభుత్వంలో, ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు అమలు అవుతున్నాయి..దానిని తీసివేసే దమ్ము ఉందా?ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో మీరు కూటమిలో ఉన్నారు. రంజాన్‌కి కొద్ది సమయం ఉద్యోగులకు రిలీఫ్ ఇస్తే, ఆంధ్ర పదేశ్ తెలంగాణలో జీవో ఇస్తే బండి సంజయ్ మాట్లాడు తున్నారు. నరేంద్ర మోడీ గుజరాత్ ముఖ్యమంత్రి ఉన్నప్పుడు 70 ముస్లిం అల్పదాయక వర్గాల మైనార్టీలకు ఈబీసీ రిజర్వేషన్లు ఇచ్చారు. దీనికి బండి సంజయ్ సమాధానం చెప్పాలి. ఢిల్లీ, మహారాష్ట్ర లో రిజర్వేషన్లు లేవా? అది రద్దు చేసే దమ్ముందా? దూదేకుల ఇతర ముస్లిం వర్గాలు బీసీ లలోకి కొత్తగా వచ్చాయా?42 శాతం రిజర్వేషన్లలో ఎబిసిడీ పాపులేషన్ ప్రకారం డివైడ్ అవుతాయి. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉండి మేము బిల్లు పెట్టినప్పుడు మిమ్మల్ని అడుగుతున్నాం.. ఈప్రశ్నలు అన్ని శాసన సభలో చర్చ జరిగాయి.ఏకగ్రీవంగా జాతీయ పార్టీగా మద్దతు ఇచ్చారు.కేంద్రం స్టాండ్ ఒక విధంగా రాష్ట్రం స్టాండ్ ఒక విధంగా ఉండదు. మీ ఎమ్మెల్యేలు శాసనసభలో బిల్లు పెట్టినప్పుడు ఏకగ్రీవంగా మద్దతు ఇచ్చారు. అసెంబ్లీ ప్రొసీజర్ ఇస్తాం..కేంద్ర పార్టీఅనుమతి ఇవ్వకుండా జరగలేదు. బీజేపీ ఆర్గ్యుమెంట్స్ డ్రామా. మీరు కూటమిలో ఉన్న ప్రభుత్వం దగ్గర రిజర్వేషన్లు తొలగించి ఇక్కడికి రండి. బండి సంజయ్,కిషన్‌రెడ్డి మీరు కేంద్ర మంత్రులుగా బీసీ ప్రధాని అని చెప్పుకునే నరేంద్ర మోడీ e ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు దేశం మొత్తం మీద 13 శాతం ఉన్న వారికి 10 శాతం రిజర్వేషన్లు ఇస్తున్నారు ఇదేం పద్ధతి అందులో మైనార్టీలకు రిజర్వేషన్లు ఉన్నాయా లేదా? అప్పుడు ఎట్లా ఆమోదం తెలిపారు? ముక్కు నేలకు రాయాలి. మీరు హిందువుల గురించి మాట్లాడతారు

ఆర్థిక పరమైన అంశాల మేరకే రిజర్వేషన్లు ఇసున్నారు. మతపరమైన అంశాలు లేవు.

వాటి ప్రకారమే రిజర్వేషన్లు చేయాల్ని చెప్తున్నాం. తెలంగాణలో ఉన్న 139 కులాలకు ఎబిసిడిగా ఇవ్వబ డ్డాయి. ఆ ప్రకారమే రిజర్వేషన్లు వస్తాయి. 10 శాతం వాళ్ళకే రిజర్వేషన్లు ఇస్తున్నారు.బాధ్యత గల కేంద్రమంత్రి మాట్లాడే మాటల.? ఉదయం లేస్తే మతం..ఎన్నికలస్తే మతం. మేము ఉదయం లేస్తే గుడికి వెళ్తాం. మొక్కుతాం. రిజర్వేషన్లకు సంబంధించి బలహీన వర్గాల బిడ్డలం. చీము నెత్తురు ఉంది. తెలంగాణ డీఎన్ఏ లో ఉందా అని గతంలో కూడా అడిగాం. గతంలో కూడా తెలంగాణ కు సంబంధించి తలుపులు వేసి తెలంగాణ ఎత్తుకుపోయారు అని చెప్పారు. తలుపులు తీసి తెలంగాణ శాసన సభలో చర్చ చేసి బిల్లు ఆమోదం చేశాం..దీనికి మద్దతు ఇవ్వండి. మీ చిత్తశుద్ధి నిలబెట్టుకోండి. మీకు హృదయ పూర్వక విజ్ఞప్తి చేస్తున్న. బండి సంజయ్,ఈటెల రాజేందర్,లక్ష్మణ్, ఆర్వింద్ కుమార్ మీ బాధ్యత. మతం- పేరు వాయిదా వేసే ప్రయత్నం చేస్తున్నారా? ఈడబ్ల్యూఎస్‌లో ముస్లింల లను చేర్చలేదా? ఇందిరా సహానీ సహేతుకమైన లెక్కలు కావాలి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం సహేతుకంగా లక్ష మంది ఉద్యోగులు క్షేత్ర స్థాయిలో చేసిన లెక్కలు మా దగ్గర ఉన్నాయి.

సిఎస్ ద్వారా ప్లానింగ్ డిపార్లెంట్ బీసీ కమిషన్ ఆధ్వర్యంలో డెడికేటెడ్ కమిషన్ ద్వారా అప్రూవల్ అయి శాసన సభ లో చట్టం చేసిన తరువాత కూడా శాంటిటి అడిగితే ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేసినట్టే. శాసన సభలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచడానికి మీరు మద్దతు ఇచ్చారు.

చాలా రాష్ట్రాల్లో 50 శాతం రిజర్వేషన్ల కాప్ దాటింది. తెలంగాణలో ఇంకా 50 శాతం దాటలేదు. బీసీ లకోసం 50 శాతం కాప్ దాటుతుంది. తెలంగాణ కోసం సకల జనులు కొట్లాడినా మాదిరి బీసీల రిజర్వేషన్ల కోసం కొట్లడుతం. తెలంగాణ సాధన స్ఫూర్తి ..తెలంగాణ బీసీ రిజర్వేషన్లు పెంపు దేశానికి రోల్ మోడల్.

## రాష్ట్రంలో పలుచోట్ల వర్షం

(మొదటి పేజీ తరువాయి)

మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి.

అమ్రాబాద్ ఉమ్మడి మండలంలోని పదర కోడోనిపల్లి గ్రామంలో గురువారం మధ్యాహ్నం పిడుగుపడింది. కండ్లగుంట గ్రామ సమీపంలో వేరుశనగ పంట పొలాల్లో కూలి పనులు చేస్తుండగా పిడుగుపడి సుంకరి సైదమ్మ, వీరమ్మ అనే కూలీలు అక్కడికక్కడే మృతి చెందగా సుంకరి లక్ష్మమ్మకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో గ్రామంలో విషాదఛాయలు నెలకొని ఉన్నాయి. గత కొన్ని రోజులుగా ఉక్కపోతతో ఇబ్బంది పడుతున్న హైదరాబాద్ నగరవాసులను వరుణుడు పలకరించాడు. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాలో వర్షం కురిసింది. దీంతో నగర వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. హిమయత్‌నగర్, కోఠి, అమీర్‌పేట, బోరబండ, జూబ్లీహిల్స్, ఎల్బీనగర్, హయత్‌నగర్, మేడ్చల్, విద్యానగర్, కోఠి, అబిడ్స్ తదితర ప్రాంతాల్లో ఓ మోస్తరు వర్షం కురిసింది. పలు చోట్ల ట్రాఫిక్ జామ్ అయ్యింది. ఖైరతాబాద్‌లోని మెర్క్యూరీ హోటల్ వద్ద ఓ కారుపై చెట్టు కూలింది.

ఈ ఘటనలో ఇద్దరు మహిళలు సురక్షితంగా బయటపడ్డారు. అకాల వర్షంతో హైదరాబాద్ మహా నగరంలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. రాష్ట్ర సచి వాలయం ముందుభాగం చెరువును తలపిస్తోంది. ఛార్మినార్‌లోని ఓ మినార్‌పై నుంచి కొంత మట్టి కిందపడింది. ఈ ఘటనలో ఎలాంటి నష్టం వాటిల్లలేదు. వివిధ చోట్ల రోడ్లపై వర్షపు నీరు ప్రవహిస్తోంది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మలక్‌పేట వంతెన వద్ద వరదనీరు నిలిచిపోయింది. రాజ్‌భవన్ రోడ్డుపై వరద నీరు ప్రవహిస్తుండటంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. తెలుగుతల్లి ఫ్లైఓవర్ కింద భారీగా నీరు చేరింది. పలుచోట్లు- చెట్లు- కూలిపోయాయి. స్తంభాలు ఒరిగిపోయాయి. ఖైరతాబాద్- పంజాగుట్ట మధ్య వాహనాల రాకపోకు నిలిచి పోయాయి. హైదరాబాద్ నగరంలో భారీ వర్షాలు పడుతున్న ప్రాంతాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రజలకు ఎక్కడా ఇబ్బంది లేకుండా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. భారీ వర్షం, ఈదురు గాలులతో రాజధాని హైదరాబాద్ నగరంలో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి.


అన్ని శాఖల అధికారులను అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సీఎస్ ను ముఖ్యమంత్రి ఆదేశించారు. లోతట్టు- ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బంది పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రోడ్లపై నీటి నిల్వలు లేకుండా ట్రాఫిక్ సమస్య, విద్యుత్ అంతరాయాలు లేకుండా జీహెచ్ఎంసీ, పోలీస్, హైడ్రా, విభాగాలు సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

విద్యుత్ సరఫరా నిలిచిపోయిన ప్రాంతాల్లో వెంటనే సమస్యను పరిష్కరించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో జలమయమైన కాలనీల్లో ప్రజలకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు. ట్రాఫిక్ సమస్యను సాధ్యమైనంత త్వరగా క్లియర్ చేసి వాహనదారులు త్వరగా ఇళ్లకు చేరుకునేలా చూడాలని పోలీసు అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల అధికారులు, సిబ్బంది చేపట్టే సహాయక చర్యల్లో భాగస్వాములు కావాలని ఆదేశించారు. జిల్లాల్లో కూడా వర్షాలు, ఈదురుగాలులు, వడగండ్లు పడుతున్నందున జిల్లాల కలెక్టర్లు, పోలీసు అధికారులు, అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. ఉపరితల ఆవర్తన ప్రభావంతో హైదరాబాద్‌లో ఒక్కసారిగా భారీ వర్షం కురవడంతో ప్రజలకు ఇబ్బందులు లేకుండా అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టాలని హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించారు. జీహెచ్ ఎంసీ పరిధిలోని ఆరు జోన్లలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఎర్రమంజిల్ ప్రాంతంలో చెట్టు- కూలడంతో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా డీఆర్ఎఫ్, జీహెచ్ఎంసీ ఐఆర్టి టీమ్స్ వాటిని క్లియర్ చేసింది. సెక్రటేరియట్, రాజ్ భవన్ రోడ్, మసబ్ ట్యాంక్ పరిసర ప్రాంతాలతో పాటు- నగరంలో ఉన్న వాటర్ లాగింగ్ పాయింట్స్ వద్ద జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు వెంట వెంటనే నీటిని తొలగించాలని ఆదేశించారు. ప్రధాన రోడ్లపై వరద ప్రభావం వల్ల ట్రాఫిక్ ఏర్పడిందని అరగంటలోపు వాటర్ క్లియర్ చేస్తామని అధికారులు తెలిపారు. డ్రైనేజీ పొంగిపొర్లకుండా తపూశి జెట్టింగ్ మిషన్స్ ద్వారా అరికడుతున్నారు. పోలీస్, జీహెచ్ఎంసీ, వాటర్ బోర్డు, విద్యుత్ అధికారులు సమన్వయం చేసుకొని వర్ష ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# వక్ఫ్ బోర్డు తీరుపై హైకోర్టు ఆగ్రహం

**ఖురాన్ స్ఫూర్తికి విరుద్ధమన్న జడ్జి**

హైదరాబాద్,ఏప్రిల్3(వార్త వేదిక సూర్య): దేశవ్యాప్తంగా వక్ఫ్ బోర్డుపై చర్చ జరుగుతున్న వేళ దాని తీరుపై తెలంగాణ హైకోర్టు సీరియస్ అయ్యింది. దివ్య ఖురాన్ స్ఫూర్తిని వక్ఫ్ బోర్డు విస్మరించిందని జస్టిస్ నగేశ్ భీమపాక ఆగ్రహం వ్యక్తం చేశారు. గతేడాది ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను వక్ఫ్ బోర్డు అమలు చేయక పోవడంపై సీరియస్ అయ్యారు. పేదల పక్షాన వక్ఫ్ బోర్డు పనిచేయట్లేదని జస్టిస్ నగేశ్ తీవ్రంగా స్పందించారు. ఈ సందర్భంగా పవిత్ర ఖురాన్‌లోని పేరాలను జస్టిస్ నగేశ్ భీమపాక ఉటంకించారు. పాదరక్షలు విడిచి ఖురాన్‌లోని అంశాలు చదివి వినిపించారు. అలాగే పిటిషనర్లు సైతం ఖురాన్ స్ఫూర్తిని మరిచిపోయారని వ్యాఖ్యానించారు. వక్ఫ్‌బోర్డుపై హైకోర్టులో గతేడాది పలు పిటిషన్లు దాఖలు అయ్యాయి. ముఖ్యంగా ఇబాదత్‌ఖానాను స్వాధీనం చేసుకోవాలని పిటిషినర్ కోర్టును ఆశ్రయించారు. అయితే ఇరువర్గాల వాదనలు విన్న ధర్మాసనం.. గతేడాది మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఇబాదత్ ఖానాను స్వాధీనం చేసుకోవాలని మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. అలాగే ఇబాదత్ ఖానా నిర్వహణకు కమిటీ- వేయాలని సూచించింది. ఈ




నిర్వహణ కమిటీ-లో ఈక్వల్ మెంబర్స్‌కు చోటు- కల్పించాలని ఆదేశించింది. అయితే హైకోర్టు ఇచ్చిన తీర్పును వక్ఫ్ బోర్డు పెడచెవిన పెట్టింది. హైకోర్టు ఆదేశాలను అమలు చేయకుండా నిర్లక్ష్యం వహించింది. దీనిపై పిటిషనర్ మరోసారి ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించగా.. విచారణ చేపట్టిన జస్టిస్ నగేశ్ భీమపాక ధర్మాసనం తీవ్రంగా స్పందించింది. హైకోర్టు ఆదేశాలను అమలు చేయకపోవడంపై అసహనం వ్యక్తం చేసింది. వక్ఫ్ బోర్డు తీరుపై మండిపడింది.

## సుప్రీం తీర్పు విద్యార్థుల విజయం: కెటిఆర్

హైదరాబాద్,ఏప్రిల్3(వార్త వేదిక సూర్య): కంచ గచ్చిబౌలి పర్యావరణ పరిరక్షణ కోసం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. ఇది హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల విజయం. విద్యార్థుల నిస్వార్థ నిరంతర స్ఫూర్తివంతమైన పోరాటం వల్లనే ఈ సానుకూల తీర్పు వచ్చింది.

కంచ గచ్చిబౌలి భూముల పరిరక్షణ కోసం మద్దతు ఇచ్చిన ఉద్యమకారులు, సెలబ్రెటీలు, పర్యావరణ ప్రేమికులు, మీడియా, సోషల్ మీడియా.. ప్రతి ఒక్కరికీ విద్యార్థుల తరపున ధన్య వాదాలు అని కేటీఆర్ పేర్కొన్నారు.

## బిసి రిజర్వేషన్ల కోసం పోరాడుతాం

(మొదటి పేజీ తరువాయి)

తీసుకెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ మాట్లాడుతూ.. ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలని సూచించారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ వెన్నంటే ఉన్నారని అన్నారు. మేలు చేస్తే మరచిపోరని చెప్పారు. రిజర్వేషన్లు బడుగు బలహీన వర్గాల్లో జీవితాల్లో మార్పులు తెస్తాయని అన్నారు. మరింత కష్టపడి అందరికీ సంక్షేమ ఫలాలను పంచాలని సూచించారు. ఈ సందర్భంగా తనను కలిసి రాష్ట్ర నాయకులను సోనియా గాంధీ ఆప్యాయంగా పలకరించారు.

## రైల్‌రోకో కేసు కొట్టివేత

(మొదటి పేజీ తరువాయి)

కేసును కొట్టివేయాలంటూ కేసీఆర్ పిటిషన్ దాఖలు చేశారు. రైల్‌రోకో జరిగిన సమయంలో కేసీఆర్ సంఘటన స్థలంలో లేరని ఆయన తరఫు న్యాయవాది వాదించారు. కేసీఆర్ పిలుపుతోనే రైల్‌రోకో నిర్వహించారని పబ్లిక్ ప్రాసిక్యూటర్ తన వాదనలు వినిపించారు. ఇరువైపుల వాదనలు విన్న న్యాయస్థానం.. కేసీఆర్‌పై నమోదైన కేసును కొట్టివేస్తూ తీర్పు వెలువరించింది.

## సుప్రీంతీర్పుతో సెంట్రల్ వర్సిటీ విద్యార్థుల హర్షం

హైదరాబాద్,ఏప్రిల్3(వార్త వేదిక సూర్య): కంచ గచ్చిబౌలి భూముల విషయంలో రాష్ట్ర ప్రభుత్వ చర్యలు అన్నీ నిలిపివేయాలంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలపై హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హెచ్‌సీయూలో విద్యార్థులు సంబురాలు నిర్వహించారు. సుప్రీంకోర్టు తీర్పుతోనైనా రేవంత్ రెడ్డి దుందుడుకు చర్యలు విరమించుకోవాలని విద్యార్థులు సూచించారు. జీవ వైవిధ్యాన్ని కాపాడుకునేందుకు పోరాటం కొనసాగిస్తామని తేల్చిచెప్పారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
వార్తా వేదిక సూర్య దినపత్రికలో పదవి విరమణ, పుట్టినరోజు, ప్రకటనల కోసం
బహిరంగ ప్రకటనలు వ్యాపార ప్రకటనలు ఉద్యోగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు
కోసం ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు. 99853 89183, 95420 92183






వరల్డ్ వాటర్ డే వార్షికోత్సవ సందర్భంగా

## నీటిని ఆదా చేయడం మన అందరి భాద్యత

ఎం. అశోక్. అభ్యుదయ ఎడ్యుకేషనల్ సొసైటీ.ప్రెసిడెంట్ ఎం.అశోక్

**చందానగర్, 03 ఏప్రిల్ (వార్త నివేదిక సూర్య):** వరల్డ్ వాటర్ డే సందర్భంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు "నీటి సంరక్షణ మరియు ఇంకుడు గుంతలు" పై.అవగాహనా కార్యక్రమం నిర్వాహయించడమైనది. హెచ్ ఎం ప్రతాప్ రెడ్డీ మాట్లాడుతూ నీటి అవసరతను గురించి చెప్పారు, అభ్యుదయ ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు అశోక్ మాట్లాడుతూ నీరు సమస్త జీవకోటికి ప్రాణదారం నీటిని పొదుపుగా వాడుకొని ,నీటి వృధానీ అరికట్టాలని చెప్పారు, వాటర్ ఎయిడ్ ప్రతినిధి అబ్రహాం మాట్లాడుతూ నీటి సంరక్షణ, ఇంకుడు గుంతలు ఆవశ్యకత మనం చేపట్టే చర్యలు గురించి వివరించడమైనది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు మరియు సొసైటీ ప్రతినిధులు చారీ. సూర్య పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా యువతకు స్వయం ఉపాధి అవకాశాలు : డి పి ఓ స్వాతి


**మైలర్‌దేవ్‌పల్లి 03 ఏప్రిల్ (వార్త నివేదిక సూర్య):** రాజేంద్రనగర్ సర్కిల్‌లోని మైలర్ దేవ్ పల్లి వార్డులో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో, డిప్యూటీ పాలిసీ అధికారి (డిపిఓ) స్వాతి గారు రాజీవ్ యువ వికాస్



పథకానికి సంబంధించిన దరఖాస్తులను యువత నుండి స్వీకరించారు. ఈ సందర్భంగా, డిపిఓ స్వాతి మాట్లాడుతూ, "రాజీవ్ యువ వికాస్ పథకం యువతకు స్వయం ఉపాధి అవకాశాలను అందించి వారి ఆర్థిక స్థితిని బలోపేతం చేస్తుంది" అని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా, యువతకు ఉపాధి అవకాశాలు అందించడమే కాకుండా, వారి స్వయం సహాయ సంస్థల ఏర్పాటుకు కూడా అనువుగా ఉంటుంది. ఈ దరఖాస్తులు ఈ నెల 14వ తేదీ వరకు స్వీకరించబడుతాయని డిపిఓ స్వాతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఓ విజయేంద్ర, ఆర్పీలు, తిరుపతమ్మ, నవనీత, నిర్మల, ప్రేమిల, యశోద, మరియు ఎస్ హెచ్ జి సభ్యులు పాల్గొన్నారు.

## అజహరుద్దీన్‌కు ఈద్ ఉల్ ఫితర్ శుభాకాంక్షలు తెలియజేసిన కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్

**సికింద్రాబాద్, ఏప్రిల్ 3(వార్త వేదిక సూర్య):** జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అజహరుద్దీన్ ను గురువారం సోమాజిగూడ డివిజన్ కార్పొరేటర్ వనం సంగీత



శ్రీనివాస్ యాదవ్ ఆయనా క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి ఈద్ ఉల్ ఫితర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ వార్డ్ మెంబర్ నాగరాజు, విజయ్ యాదవ్, హరికృష్ణ, బాషా, ఎన్.గణేష్ తదితరులున్నారు

## మాదిగలకు మంత్రి వర్గంలో అవకాశం కల్పించాలి

- ఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాందేడ్ దుర్గయ్య.

**పెద్ద శంకరంపేట్,ఏప్రిల్ 3(వార్త వేదిక సూర్య):** గత పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వంలో అత్యంత అంచవేతకు గురైన సామాజిక వర్గం మాదిగలు అని కెసిఆర్ ఆధిపత్య ధోరణిని కాంగ్రెస్ పార్టీ ఎదుర్కొనడంలో ప్రధానంగా మాదిగలే క్రియాశీలక భూమిక పోషించారని మెదక్ జిల్లా ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి నాందేడ్ దుర్గయ్య అన్నారు.. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం.. పత్రికా సమావేశంలో మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ మొదలుకొని నేటి వరకు



భారత జాతీయ కాంగ్రెస్ పార్టీలో క్షేత్రస్థాయిలో క్రియాశీలకంగా గ్రామాల నుండి ఢిల్లీ వరకు జాతీయస్థాయి వరకు మాదిగలే ప్రధాన నాయకత్వంగా సాంప్రదాయ ఓటు బ్యాంకు గా ఉన్నారనేది చరిత్ర దాయలేని సత్యమని అన్నారు.. కానీ ఎంపీ ఎన్నికల్లో ఒక్క సీటును కూడా మాదిగలకు కేటాయించకపోవడమే కాక ఎమ్మెల్సీ పదవుల్లో కూడా మాదిగలకు అందని ద్రాక్ష లాగానే మిగిలిందని అన్నారు.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణకు మద్దతునిచ్చి మాదిగలకు అండగా నిలిచాడని మంత్రివర్గ కూర్పులో క మాదిగలకు అవకాశం కల్పిస్తాడని ఆశాభావం వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు లక్ష్మణ్ వివేక్ సురేష్బాలయ్య, మైసయ్య, శంకరయ్య, నాగరాజు, కుమార్, మహేష్, నరేష్, బూమయ్య, అనిల్, రమేష్, దాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- ఎమ్మెల్యే సబిత ఇంద్రరెడ్డి

మహేశ్వరం నియోజకవర్గము అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసిన మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**మహేశ్వరం, (వార్త వేదిక సూర్య):** మహేశ్వరం నియోజకవర్గంలో అకాల వర్షాల వలన ఉత్పన్నమైన పరిస్థితులను ఎదుర్కొనడానికి అప్రమత్తంగా ఉండాలని మాజీ మంత్రి మహేశ్వరము ఎమ్మెల్యే శ్రీమతి. పి. సబితా ఇంద్రారెడ్డి, అధికారులను ఆదేశించారు.

ఈదురు గాలులతో భారీ వర్షంతో మహేశ్వరం నియోజకవర్గంలో పలు లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఈదురుగాలుల కారణంగా తలెత్తిన పరిస్థితుల్లో ప్రజలు ఇబ్బందులు పడకుండా తక్షణ సహాయక చర్యల కోసం సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. జల్పల్లి, తుక్కుగూడ మున్సిపాలిటీ, మీర్పేట, బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్, మహేశ్వరం కందుకూరు మండలముల మరియు సరూర్నగర్ ఆర్కే పురం డివిజన్ సంబంధించిన లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బంది పడకుండా తగిన జాగ్రత్తలు తీసు కోవాలని సూచించారు.

రోడ్లపై నీరు నిలిచిన ప్రదేశాల్లో వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా, విద్యుత్ అంతరాయాలు లేకుండా, మున్సిపాలిటీ, మున్సిపల్ కార్పొరేషన్, మండల అధికారులు, జీహెచ్ఎంసీ, పోలీసు విభాగాలు సమన్వయంతో పనిచేయాలని కోరారు.

# కాలనీలా ట్రంక్ లైన్ సమస్యలను పరిష్కారం చేయాలి

- కాలనీవాసులు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి వినతి

**ఎల్ బి నగర్, ఏప్రిల్ 3(వార్త వేదిక సూర్య):** మాన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని స్వాతి రెసిడెన్సీ దగ్గర ట్రంక్ లైన్ పనులు ఆగిపోవడంతో చుట్టుపక్కల ఉన్న కాలనీవాసులు (బాలాజీ నగర్,ఫేస్.2, లక్ష్మీ భవాని కాలనీ, టీ నగర్, కె.వి.ఎన్. రెడ్డి కాలనీ, శ్రీరామ్ నగర్ కాలనీ, అంజలి రెసిడెన్సీ, స్వాతి రెసిడెన్సీ, లక్ష్మీ ప్రసన్న కాలనీ, ఆదర్శ్ నగర్, పవన్ గిరి, ఎల్లారెడ్డి ఫేస్.2) తదితర కాలనీలలో ట్రంక్ లైన్ సమస్యలు పరిష్కారం చేయాలని ఎల్బీనగర్ నియోజకవర్గం జననేత ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని గురువారం కోరడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఇట్టి ట్రంక్ లైన్ పనుల్లో భాగంగా పక్కన ఉన్న ఒక ప్రైవేట్ స్థలంలో నుంచి డ్రైన్స్ వెళుతున్న నేపథ్యంలో అట్టి ప్రైవేటు స్థల యజమానిని ఒప్పించి ట్రంక్ లైన్ నిర్మాణం కోసం మీ యొక్క సహాయ, సహకారాలు అందించాలని కొరడం జరిగింది.దానికి వారు సానుకూలంగా స్పందించి స్థలం ఇవ్వడానికి ఒప్పుకోవడంతో కొందరు నాయకులు ఆ స్థల యజమానిని బెదిరించి ఆ స్థలం ఇవ్వొద్దని తెలిపినా ట్రంక్ లైన్ పోవడానికి నిరాకరించారు. అయిన అట్టి ట్రంక్ లైన్ ఔట్ లెట్ పనుల్లో కాలనీవాసులు ఎవరు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మరోసారి మాట్లాడి ట్రంక్ లైన్ ఔట్ లేట్ ఎర్పాటు చేయించి మీకు డ్రైన్స్ సమస్యలు తీర్చుతామని హామీ ఇచ్చారు.నియోజకవర్గ అభివృద్ధే తన లక్ష్యం ,పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులకు తనవంతు సహాయసహకారాలు ఉంటాయని వారన్నారు ఈ కార్యక్రమంలో యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి,అనిల్ కుమార్ పలు కాలనీ అధ్యక్ష,కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



స్వర్గీయ సోమ జగన్నాధం గుప్తా జ్ఞాపకార్థం పారిశుద్ధ్య కార్మికులకు

# నూతన వస్త్రాలు అందించిన సోమ శ్రీనివాస్ గుప్తా

**మైలర్ దేవ్ పల్లి 03 ఏప్రిల్ (వార్త నివేదిక సూర్య):** రాజేంద్రనగర్ సర్కిల్, మైలర్ దేవ్ పల్లి డివిజన్ సోమ శ్రీనివాస్ గుప్తా తండ్రి, స్వర్గీయ క్రీ "శే" సోమ జగన్నాధం గుప్తా జ్ఞాపకంగా బాబుల్ రెడ్డి నగర్ కాలనీలో వారి స్వగృహంలో జీహెచ్ఎంసి పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలు గురువారం కుటుంబ సభ్యులు అందచేశారు. ఈ సందర్భంగా సోమ శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ:

ఈ కార్యక్రమం మా తండ్రి స్వర్గీయ క్రీ 'శే' సోమ జగన్నాధం గుప్తా జ్ఞాపకాన్ని చేసే విధంగా జరిగిందని నేను ఎంతో ఆనందంగా భావిస్తున్నాను.

మా కుటుంబం తరఫున, మేము ఎప్పటికప్పుడు సామాజిక సేవలో భాగస్వామ్యం కావాలని అనుకుంటూ, ఈ చిన్న జ్ఞాపకార్థ కార్యక్రమాన్ని నిర్వహించాం. పారిశుద్ధ్య కార్మికులు తమ సేవలకు సరైన గుర్తింపును పొందాలని మరియు వారి కష్టాలన్నీ కొంతమేరా తగ్గించే విధంగా ఈ నూతన వస్త్రాలు అందిచమన్నారు.

మా జ్ఞాపకాన్ని గౌరవించి ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. మాజీ కౌన్సిలర్, మైలర్‌దేవ్‌పల్లి బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఎంతో ముఖ్యమైనది. పారిశుద్ధ్య కార్మికుల మనోబలాన్ని పెంచడం, వారి సేవలకు గుర్తింపు ఇవ్వడం చాలా అవసరం. సోమ శ్రీనివాస్ గుప్తా తండ్రి గౌరవప్రదమైన వ్యక్తిగా మా ప్రాంతంలో ప్రముఖ పాత్ర పోషించారు. వారి జ్ఞాపకార్థం ఇలా మనం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం గౌరవంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మైలర్ దేవ్ పల్లి బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్, సోమ అశోక్, సోమ సందీప్, గట్టు ఆంజనేయులు, వనపర్తి ఆంజనేయులు, పి జగన్నాథ్, ఎస్ హనుమంత్, సాగర్ కిషోర్, రమేష్, పూజారి రవి తదితరులు పాల్గొన్నారు.



సేవా భారతీ (కిషోరి వికాస్ యోజన) ఆధ్వర్యంలో చంద్రశేఖర్ మార్గదర్శకత్వంలో

# 10వ తరగతి, ఇంటర్ విద్యార్థుల కోసం కెరీర్ గైడెన్స్ క్లాస్"

**మైలర్‌దేవ్‌పల్లి 03 ఏప్రిల్ (వార్త నివేదిక సూర్య):** రాజేంద్రనగర్ సర్కిల్ మైలర్ దేవ్ పల్లి డివిజన్ సేవా భారతీ (కిషోరి వికాస్ యోజన) ఆధ్వర్యంలో ఈ శుక్రవారం, ఏప్రిల్ 4వ తేదీ సాయంత్రం 5 గంటల నుండి 6 గంటల మధ్య పద్మశాలి పురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి మరియు ఇంటర్ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా కెరీర్ గైడెన్స్ క్లాస్ నిర్వహించబడుతుంది. ఈ శ్రేణి కార్యక్రమాన్ని అనుభవజ్ఞుడైన ప్రభుత్వ ఉద్యోగి, అకౌంట్ మేనేజర్ చంద్రశేఖర్ నిర్వహించనున్నారు. ఈ క్లాస్‌లో విద్యార్థులకు 10వ తరగతి తరువాత ఏ గ్రూప్ ఎంచుకోవాలి మరియు ఇంటర్ తరువాత ఏ కెరీర్‌లో అడుగు పెట్టాలి అనే విషయాలపై సమగ్ర మార్గదర్శనం ఇవ్వబడుతుంది.

ఈ కార్యక్రమం 10వ తరగతి మరియు ఇంటర్ విద్యార్థుల కోసం ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. విద్యార్థులు తమ భవిష్యత్తును మరింత స్పష్టంగా తెలుసుకుని, సరైన నిర్ణయాలు తీసుకోవడంలో ఈ క్లాస్ ఎంతో సహాయపడుతుంది. ఈ క్లాస్ పూర్తిగా ఉచితంగా అందించబడుతుంది, కాబట్టి అన్ని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. వివరాలు తెలుసుకోవడానికి 7075364515 నంబరుకు సంప్రదించవచ్చు.

సేవా భారతి (కిషోరి వికాస్ యోజన) పరివేశకులు ఈ కార్యక్రమం గురించి మరిన్ని వివరాలను తెలియచేస్తారు ఈ ప్రత్యేక కార్యక్రమం విద్యార్థుల భవిష్యత్తును సానుకూల మార్గంలో ఆకర్షించి, కొత్త అవకాశాలను తెరవడంలో కీలక పాత్ర పోషించనుంది.



## ప్రతి కాలనీని ఆదర్శంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం

జి.హెచ్.ఎం.సి డిప్యూటీ ఫ్లోర్‌లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మ రెడ్డి

**ఎల్ బి నగర్,ఏప్రిల్ 3 (వార్త వేదిక సూర్య):** మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ ప్రాంతంలోని నూతనంగా ఏర్పాటు చేసుకున్న శ్రీ వెంకటేశ్వర నగర్ కాలనీలో మార్నింగ్ వాక్ కార్యక్రమంలో భాగంగా జి.హెచ్.ఎం.సి. డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మ రెడ్డి కాలనీ సంక్షేమ సభ్యులతో కలిసి పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నూతనంగా భూగర్భ డ్రైనేజ్ లైన్లకు సుమారు రూ: 23.00 లక్షల వ్యయంతో సాంక్షన్ కావడం జరిగింది.

డ్రైనేజీ లైన్లు నిర్మించుకున్న తర్వాత మరో 4 నుండి 5 నెలల్లో సి.సి రోడ్లు నిర్మించుకుందామని, డ్రైనేజీ లైన్ల కొరకు సరైన లెవెల్స్ ను సమకూర్చేందుకు ముందుగా జలమండలి అధికారులను పిలిపించి పర్యవేక్షించిన అనంతరం పనులను ప్రారంభించు కుందామని కాలనీవాసులు తెలియజేశార అనంతరం కాలనీవాసులు కార్పొరేటర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

అదేవిధంగా చుట్టుపక్కల ఉన్న కాలనీవాసులకు చెత్తను రోడ్లపై, ఖాళీ స్థలాలలో వేయకుండా దయచేసి స్వచ్ఛ ఆటో లోనే వేయాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సభ్యులు వెంకటయ్య, నాగేశ్వరరావు, నునావత్ చిన్నయ్య, రమేష్, సత్యనారాయణ, శివప్రసాద్, చందు బిజెపి నాయకులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## తహశీల్దార్‌తో సమావేశమైన కార్పొరేటర్ డా. హేమ సామల

**సికింద్రాబాద్, ఏప్రిల్ 03 (వార్త నివేదిక సూర్య):** కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల గురువారం తహశీల్దార్ రానా ప్రతాప్ సింగ్ తో సమావేశమయ్యారు. అనంతర డివిజన్ లో ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించి కబ్జా కు గురికాకుండా చూడాలని కోరారు ఇప్పటికే ప్రభుత్వ భూములను ఆక్రమించేందుకు ప్రైవేట్ వ్యక్తులు ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు ప్రభుత్వ భూములను గుర్తించి సర్వే చేసి వాటి చుట్టూ కంచె వేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.కుల ధృవీకరణ,ఆదాయ ధృవీకరణ పత్రాలు ఆలస్యంగా కాకుండా త్వరగా ఎంక్వైరీ చేసి దరఖాస్తుదారులకు అందేలా చూడాలని కోరారు మరియు సుభాష్ చంద్రబోస్ నగర్ డబుల్ బెడ్రూమ్ లను అందని లబ్ధిదారులకు త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**- శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి**



**వలిగొండ ఏప్రిల్ 3 (వార్తా వేదిక సూర్య):** రాష్ట్రంలో పేదప్రజల అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం మండలకేంద్రంలో ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా ఆహార భద్రతలో సన్న బియ్యం పంపిణి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని పంపిణి చేసి మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విదంగా పేదలకు తెలంగాణ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణి చేస్తుందని, ప్రస్తుతం పంపిణి చేసే బియ్యం ప్రజలు తినే పరిస్థితిలో లేరని, మధ్య దళారీలకు అమ్మడంతో రైస్ మిల్లర్లు రీ సైక్లింగ్ చేసి ఎక్కువ ధరకు అమ్ముకొని కోట్లు దండుకుంటున్నారని అందుకే సన్న బియ్యం పంపిణి చేస్తుందని అన్నారు.

గత ప్రభుత్వం మహిళలను విస్మరించిందని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్ద పీట వేస్తుందని, ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్ల పథకాలలో మహిళలకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. యువతకు రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా సబ్సీడీ రుణాలు అందజెసి జీవనోపాధి కల్పిస్తామని అన్నారు. అర్హులైన వారికి త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు పంపిణి చేస్తామని అన్నారు. అనంతరం మార్నింగ్ వాక్‌లో భాగంగా పలు వార్డులలో పర్యటించి ప్రజల సమస్యలు, సుంకిశాల రోడ్డు పనులను, స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ఓపెన్ జిమ్, టాయిలెట్లు, వంట గది, త్రాగు నీరు ఇతర వసతులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై జిల్లా అధికారులు వనజాత, హరికృష్ణ, చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్ రెడ్డి, ఎంపిడిఓ జితేందర్ రెడ్డి, తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు రాజయ్య, కుంభం విద్యా సాగర్ రెడ్డి, వెంకటపాపి రెడ్డి, మత్స్యగిరి ఆలయ కమిటీ ఛైర్మెన్ కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి, స్థానిక మార్కెట్ కమిటీ ఛైర్మెన్ భీమా నాయక్, పాశం సత్తి రెడ్డి, గూడూరు శివశాంత్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, గుఱ్ఱం లక్ష్మారెడ్డి, బెలిద నాగేశ్వర్, బాతరాజు బాల్ నర్సింహా, సామ రాం రెడ్డి, పలుసం సతీష్, గరిసె రవి, కంకల కిష్టయ్య, గజ్జెల అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మోటకొండూరు పట్టణ అధ్యక్షుడుగా బుగ్గ కొమురయ్య



**మోటకొండూరు/వార్తా వేధిక సూర్య :** మోటకొండూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గంగాపురం మల్లేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు ఎన్నిక నిర్వహించడం జరిగింది .ఈ ఎన్నికలో కార్యకర్తల అభిప్రాయాల మేరకు కాంగ్రెస్ పార్టీ టౌన్ నూతన అధ్యక్షులుగా బుగ్గ కొమురయ్య ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది .ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కోంతం మోహన్ రెడ్డి ,ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్, డైరెక్టర్ తండపాండురంగయ్య గౌడ్ ,మోటకోండూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రఘునాథరాజు ,జిల్లా కాంగ్రెస్ నాయకులు భూమండ్ల శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ రేగు శ్రీనివాస్, వార్డు సభ్యులు కాంబోజు నాగారాజు ,మాజి ఎంపిటిసి బాల్ద రామక్రిష్ణ ,మహిళా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బోట్ల కవిత మహిళా కాంగ్రెస్ నాయకురాలు మానస, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోల్లూరి యాదగిరి ,ఎత్తరి బాల్ రాజ్ ,మైనారిటీ నాయకులు ఎం డి లతిఫ్, గడ్డం వెంకటేష్ ,భూమండ్ల ఇస్తారి, రేగు అశోక్ ,వంగాల స్వామి ,మోటే అంజయ్య ,లోడే మల్లేష్, కట్కూరి రఘు ,జీవులకపల్లి రాములు ,దయ్యాల పాండు ,బాల్ద శ్రీశైలం ,మరి కుక్కల మహేష్ ,గంధమల్ల స్వామి, జంపాల నరేందర్, బాల్ద రాజు ,బాల్ద విట్టల్ ,గౌతం రాజు, వంగాల చంద్రమౌళి ,రేగు నర్సింహులు, రేగు బాల్ రాజ్ ,బుగ్గ జనార్థన్, బుగ్గ సత్యనారాయణ, భూమండ్ల శ్రీనివాస్ ,గడ్డం శ్రీనివాస్, భూమండ్ల వెంకటేష్ ,దయ్యాల అంజయ్య, వంగాల మల్లేష్ ,భూమండ్ల బుచ్చేందర్, రవిందర్ ,వంగపల్లి జహంగిర్ ,వంగపల్లి మల్లేష్, బిరకాయల పరుశురాములు ,బుగ సిద్దులు ,బాల్ద నాగమల్లేష్ ,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంగు శేఖర్ రేడ్డి ,ఆలేరు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి బుగ్గ మహేష్ ,సినియర్ నాయకులు పంతంగి ఉదయ్ గౌడ్, భువనగిరి నర్సింగ్ రావు, వట్టిపల్లి మదు, జంగవెల్లి రాజశేఖర్ ,అద్దమడుగు నాగారాజు ,బాల్ద మదు ,గవ్వల సిద్దులు, బాల్ద సిద్దులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆటో యూనియన్ నాయకులు ,యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మారుమూల గిరిజన తండాలలో సైతం

# తీవ్ర వ్యతిరేకతను మూటగట్టుకున్న రేవంత్ సర్కార్

**బీజేపీ మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్**



**నారాయణపురం ఏప్రిల్ 03(వార్తా వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అభయ హస్తం పేరుతో ఇచ్చిన 6 గ్యారెంటీలలో ఏ ఒక్కటి నెరవేర్చక పోవడంతో నారాయణపురం మండలం పొర్లగడ్డ తండాలో భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా మండల అధ్యక్షులు ఆంబోతు హాతిరామ్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన దరఖాస్తుల సేకరణ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలపై ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్ గారు తండాలోని వృద్ధులను, మహిళలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్న సందర్భంగా ఆ తండా ప్రజలు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలకు మోసపోయి మేము ఓట్లు వేశామని,గెలిచిన తర్వాత రేవంత్ రెడ్డి మాకు ఇచ్చిన హామీలను పక్కనపెట్టి మమ్మల్ని నట్టేట ముంచాడని వృద్ధులు మహిళలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు, వారితో మాట్లాడిన అనంతరం రాజుగౌడ్ మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం కింద 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు ?2500/- రూపాయలు,వృద్ధులకు ఆసరా పింఛన్ ?4000/- రూపాయలు ఇస్తానని బూటకపు హామీలు ఇచ్చి అధికారంలోకి రాగానే ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజలను మోసం చేసాడని,ఆ యొక్క పథకాలను వెంటనే అమలు చేసేదాకా అన్ని గ్రామాలలో పర్యటించి ప్రజల తరపున భారతీయ జనతా పార్టీ దరఖాస్తులు స్వీకరిస్తున్నామని దానికి ప్రజల తరపునుండి అనూహ్య స్పందన ఉందని,ఈరోజు మేము తీసుకున్న దరఖాస్తులను ప్రజల తరపున మండల తహసీల్దార్ గారికి మరియు జిల్లా కలెక్టర్ గారికి భారతీయ జనతా పార్టీ సంస్థాన్ నారాయణపురం మండల శాఖ ఆధ్వర్యంలో అందజేయడం జరుగుతుందని ఆ రోజు ప్రతి గ్రామం నుండి ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొనాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో బీజేపీ భూత్ అధ్యక్షులు ఆంగోత్ భగవాన్ నాయక్,ఉదావత్ శంకర్ నాయక్, BJYM మండల ప్రధాన కార్యదర్శి గూడూరు మంజునాథ్ రెడ్డి,సోషల్ మీడియా కన్వీనర్ కొర్ర రాజేష్ నాయక్, అంగోత్ రాజేంధర్ నాయక్, బిజెపి సీనియర్ నాయకుడు, ఉదావత్ రామకోటి నాయక్

ఉదావత్ రవిబాబా, అంగోత్ అంజి నాయక్ గ్రామ ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.


# దొడ్డి కొమురయ్య 98వ జయంతి వేడుకలు




**వలిగొండ ఏప్రిల్ 3 (వార్తా వేదిక సూర్య):** వలిగొండ పట్టణ కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 98 వ జయంతి వేడుకలను రాజీవ్ గాంధీ చౌక్ వద్ద ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.

ఈ కార్యక్రమంలో వలిగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ బీమా నాయక్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కంకల కిష్టయ్య, యువ జన నాయకులు ఎమ్మె లింగస్వామి, కురుమ సంఘం మండల అధ్యక్షుడు ఎమ్మె లక్ష్మయ్య, శ్రీ మత్సగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి, మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజ్, కుంభం విద్యాసాగర్ రెడ్డి, కుంభం వెంకట్ పాపిరెడ్డి, మాజీ సర్పంచులు పబ్బు ఉపేందర్ బోస్, బొల్ల లలితా శ్రీనివాస్, ఉలిపే మల్లేశం, గరిసె రవి, బీసీ సంఘం అధ్యక్షుడు సాయిని యాదగిరి, బత్తిని లింగయ్య, బత్తిని సహదేవ్, కొండూరు భాస్కర్, చిట్టెడి జనార్దన్ రెడ్డి, గూడూరు శివశాంత్ రెడ్డి, పలుసం సతీష్ గౌడ్, చెరుకు శివయ్య, గుర్రం లక్ష్మారెడ్డి, కాసుల వెంకన్న గౌడ్, ఈతాప రాములు, ఎమ్మె మల్లేశం, ఎమ్మె లక్ష్మయ్య, పాశం స్వామి, ఎమ్మె కుమార్, ఎమ్మె శేఖర్, బచ్చె చంద్రమౌళి, తుమ్మల శ్రీనివాస్, ఐటిపాముల రవీందర్, బత్తిని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గట్టుమైసమ్మ దేవస్థాన కమిటీ చైర్మన్‌గా పండుగ రాజు ముదిరాజ్





**బొమ్మలరామారం, 3 ఏప్రిల్ (వార్తా వేదిక సూర్య):** మండల కేంద్రంలోని శ్రీ గట్టు మైసమ్మ దేవస్థానం కమిటీ చైర్మన్ గా పండుగ రాజు ముదిరాజ్ గురువారం ఎన్నికయ్యారు. దేవాలయ సమగ్ర అభివృద్ధి, ఉత్సవాల నిర్వహణ కోసం గ్రామస్తులందరూ కలిసి కులానికి ఒకరు చొప్పున 15 మందిని డైరెక్టర్లుగా ఎన్నుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ పదవి కోసం 15 మందిలో డ్రా విధానంలో తీయగా పండుగ రాజును చైర్మన్ పదవి వరించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేవస్థాన కమిటీ చైర్మన్‌గా ఆలయ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. రోడ్డు, మౌలిక వసతి సదుపాయాల ను భక్తులకు కల్పించేందుకు శ్రమిస్తామన్నారు. గట్టు మైసమ్మ ఆలయం నుండి జియాపల్లి బీటీ రోడ్డువరకు కబ్జాలకు గురైన నక్ష బాట పునరుద్ధ రణకు కమిటీ ఆధ్వర్యంలో పని చేస్తామన్నారు. శ్రీరామనవమి అనంతరం జరిగే గట్టు మైసమ్మ ఉత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు, భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలను కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. తన ఎన్నికకు సహకరించిన ముదిరాజ్ కులస్తులతో పాటు గ్రామస్తులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గ్రామ వేద పండితులు గుండు గిరిధర్ శర్మ చే నియామక పత్రాన్ని అందుకున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాంపల్లి మహేష్ గౌడ్, సింగిల్ విండో చైర్మన్ గూదె బాల నర్సయ్య, మాజీ ఉప సర్పంచ్ జూపల్లి భరత్, మాజీ ఎంపీటీసీ ఈదమ్మ యాదయ్య, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఎల్లబోయిన రవిశంకర్, పెద్దలు ఎల్లబోయిన వెంకటయ్య, కుక్క దువ్వ రామకృష్ణ, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుశంగల సత్యనారాయణ, గణేష్, శాదం వీరేష్, హరిబాబు, భాస్కర్, గ్రామ కుల పెద్దలు, యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.






## స్పీడ్ బ్రేకర్ల సూచిక

# బోర్డులను ఏర్పాటు చేయాలి

**- బి.ఆర్.ఎస్. డిమాండ్**

**మోత్కూరు ఏప్రిల్ 03 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలో కొత్తగా నిర్మించిన రహదారిపై స్పీడ్ బ్రేకర్లు, సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని బి.ఆర్.ఎస్ మున్సిపల్ అధ్యక్షులు జంగ శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఈ మేరకు బి.ఆర్.ఎస్.పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ మత్స్య గిరి కి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో రహదారి పూర్తైన నేపథ్యంలో స్పీడుబ్రేకర్లు, సూచిక బోర్డులు లేకపోవడంలో తరచుగా ప్రమాదాలు చోటు చేసుకుంటు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే స్పందించి పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా నుండి భిక్కేరు బ్రిడ్జి వరకు ( మూలములుపు ఉన్నా చోట) స్పీడ్ బ్రేకర్లు, బోర్డులను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్. ఎస్ జిల్లా నాయకులు మర్రి అనిల్ కుమార్, పురుగుల మల్లయ్య, చేతరాశి వెంకన్న, బోడ శ్రీను, గుంటి దేవా, బుర్ర వెంకన్న, మొరిగాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మ ఆచార్యకు ఉగాది పురస్కారం

**మోత్కూరు ఏప్రిల్ 03 (వార్త వేదిక సూర్య):**

ఉగాది పండుగ పురస్కరించుకొని త్యాగరాయ గాన మానస అర్ట్స్ థియేటర్ ఆధ్వర్యంలో హైదరాబాద్ (చిక్కడపల్లి) లోని ఈ నెల 2న, నిర్వహించిన కవి సమ్మేళన సభలో మోత్కూరు పట్టణానికి చెందిన కవి బ్రహ్మ ఆచార్య పాల్గొని కవిత వినిపించారు.ఈ సందర్భంగా ప్రముఖ కవులు వి.పి.చంద్రరావు, కీర్తి, పురస్కార



గ్రహీత బండారుపల్లి రామచంద్ర రావు మానస ఆర్ట్స్ థియేటర్స్ అధ్యక్షులు వారిచే తనను ఉగాది పురస్కారంతో పాటు,శాలువతో సన్మానించినట్లు బ్రహ్మ ఆచార్య గురువారం నాడు మోత్కూరు విలేకరులతో తెలిపారు.

# మోత్కూరు బస్టాండ్‌లో ఆర్టీసీ కార్గో సేవలు వెంటనే పునరుద్ధరించాలి

**మోత్కూరు, ఏప్రిల్ 03 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు ఆర్టీసీ బస్టాండ్ లోని ఆర్టీసీ కార్గో సెంటర్ మూతపడడం వల్ల దూర ప్రాంతం నుండి పార్శిలు పంపించే ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బయ్యని రాజు, ఆవేదన వ్యక్తంచేశారు. గురువారం నాడు ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఇక్కడ కార్గో సేవలు ఉండటం వల్ల మోత్కూరు పాటు, గుండాల, ఆత్మకూరు(ఎం) అడ్డగుడూరు మండలాలకు మంచి సౌకర్యం ఉండేదన్నారు. కార్గో సేవలు నిలిచిపోవడం వల్ల హైదరాబాద్ ,నల్గొండ ,సూర్యాపేట దూర ప్రాంతాల నుండి మోత్కూరు కు ప్రతినిత్యం పంపించే పార్సిల్ ఆగిపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే కార్గిల్ టెండర్లు వేసి సేవలు పునరుద్ధరించే విధంగా ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు..



## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట


**తేదీ : 03/04/2025, గురువారం**

**శ్రీస్వామి వారి ఆదాయము రూ: 16,35,894/-**

**శ్రీ స్వామి వారికి 1400 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 70,000/- |
| ప్రధాన బుకింగ్ | - | 1,03,300/- |
| కైంకర్యములు | - | 500/- |
| సుప్రభాతం. | - | 8,400/- |
| బ్రేక్ దర్శనం. | - | 82,800/- |
| వ్రతాలు | - | 99,200/- |
| వాహన పూజలు | - | 10,600/- |
| VIP దర్శనం | - | 1,35,000/- |
| ప్రచారశాఖ | - | 7,200/- |
| పాతగుట్ట | - | 20,110/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 1,93,500/- |
| యాదఋషి నిలయం | - | 63,418/- |
| సువర్ణ పుష్పార్చన | - | 40,116/- |
| శివాలయం | - | 3,400/- |
| శాశ్వత పూజలు. | - | Nill |
| పుష్కరిణి | - | 550/- |
| ప్రసాదవిక్రయం | - | 7,64,330/- |
| లాకర్స్ | - | 260/- |
| అన్నదానం | - | 20,210/- |
| విమాన గోపురం | - | Nill |
| లీజెస్ | - | Nill |
| ఇతరములు | - | 13,000/- |



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






# మోత్కూరు ఇంచార్జి తహశీల్దార్‌గా ఉపేందర్ బాధ్యతలు స్వీకరణ



**మోత్కూరు, ఏప్రిల్ 03 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మండల ఇంచార్జి తహశీల్దార్ గా ఎం. ఉపేందర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు తహశీల్దార్ పనిచేసిన రాంప్రసాద్ మార్చి 31తో పదవీకాలం ముగియడంతో ఏడాది కాలంగా డిప్యూటీ తహశీల్దార్‌గా ఇక్కడ పనిచేస్తున్న ఎం. ఉపేందర్ కు ఇంచార్జి తహశీల్దార్‌గా ప్రభుత్వం ఉత్వర్వులు జారీ చేసింది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం కోసం యువకులు కుల, ఆదాయం దరఖాస్తులు కోసం చేయగా తహశీల్దార్ లేకపోవడంతో దరఖాస్తులు ఆగిపోయాయి. దీనికి తోడు ప్రజలు వివిధ దరఖాస్తులు చేయగా వాటిలంటింటిని ప్రజలకు ఏలాంటి అసౌకర్యం కలగకుండా యధాస్థితికి తీసుకురావడానికి ప్రయత్నిస్తాని తహశీల్దార్ ఉపేందర్ తెలిపారు.

# మోత్కూరులో ఘనంగా చత్రపతి శివాజీ వర్ధంతి వేడుకలు

**మోత్కూరు, ఏప్రిల్ 03 (వార్త వేదిక సూర్య):** శత్రువుల గుండెల్లో వణుకు పుట్టించిన చత్రపతి శివాజీ మహారాజ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సామాజిక సేవకులు ప్రకృతి అవార్డు గ్రహీత బిళ్లపాటి గోవర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు.



గురువారం నాడు స్థానిక గ్రంథాలయంలో చత్రపతి శివాజీ మహారాజ్ 345 వ, వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చత్రపతి శివాజీ మహారాజ్ అభిమానులు చేతరాశి వెంకన్న, బుర్ర శ్రీనివాస్ గౌడ్ , మర్రి అనిల్ కుమార్, జంగ శ్రీనివాస్ , బయ్యని గిరి ప్రసాద్ ,బుంగపట్ల అర్జున్, వడకాల కిషన్, మమ్మద్ నయీమ్ , చిలకమర్రి బాబు చారి, ఎడ్ల బీముడు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి పన్ను వసుళ్లలో జిల్లాలో మోత్కూరు మున్సిపాలిటీ అగ్రస్థానం

**మోత్కూరు ఏప్రిల్ 03 (వార్త వేదిక సూర్య):** 2024- 25 ఆర్థిక సంవత్సరానికి గాను ఇంటి పన్ను వసూళ్లలో మోత్కూరు మున్సిపాలిటీ 78%తో జిల్లాలో అగ్రస్థానంగా




నిలిచింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ కే సతీష్ కుమార్ ను గురువారం నాడు కమీషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మిట్రేషన్ శ్రీదేవి అప్రిసియేషన్ ఉత్తమ అవార్డు ప్రధానం చేశారు.

ఈ సందర్భంగా కమీషనర్ సతీష్ కుమార్ మాట్లాడుతూ మున్సిపల్ సిబ్బంది పట్టణ ప్రజలు అందరి సహకారంతో ఇంటి పన్నులు వసూళ్ళలో సాధ్యమైనదని చెప్పారు. అదే విధంగా 2025-26 ఆర్థిక సంవ త్సరానికి సంబంధించి ఈనెల 30 వరకు ఇంటి పన్ను చెల్లింపుకు 5% తగ్గింపు లభిస్తుందని తెలిపారు. పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు..

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 3(వార్త వేదిక సూర్య):** పురపాలక కేంద్రంలోని తక్షశిల హైస్కూల్ 1995-2004 సంవత్సరం (1 నుండి 9వ తరగతి వరకు) బ్యాచ్ పూర్వ విద్యార్థులు గురువారము స్థానిక కర్నాటి కళ్యాణ వేదికలో ఆత్మీయ సమ్మేళనం



కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో చిన్ననాటి జ్ఞాపకాలను వారు గుర్తు చేసుకున్నారు.

ఈ సందర్భంగా తమకు విద్యా బుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు బాలరాజ్, సంగమేశ్వర్, దానయ్యలను శాలువా మొమెంటాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రవీందర్ రెడ్డి ,వెంకటేష్, మహేందర్ రెడ్డి ,కరుణాకర్ రెడ్డి, భాగ్యలక్ష్మి ,ఆశ్రిత ,స్వర్ణ ,శ్రీలత మరియు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

**నారాయణపురం ఏప్రిల్ 03 (వార్తా వేదిక సూర్య):** మునుగోడు నియోజకవర్గంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎమ్మెల్యే సహకారమతో గ్రామాలలో ప్రజా సమస్యల పరిష్కారం అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరించే విధంగా నిరంతరము కృషి చేస్తూ ఉంటే బిజెపి నాయకులు కావాలని తప్పుడు ప్రచారంతో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి తప్పుదారి పట్టిస్తున్నారని. మహాలక్ష్మి పథకం. గృహ జ్యోతి పథకం రైతు భరోసా రైతు రుణమాఫీ సన్నబియ్యం పంపిణీ తెల్ల రేషన్ కార్డు ఇందిరమ్మ ఇండ్లు ఇలాంటి సంక్షేమ పథకాలను అందించిన ఘనత కాంగ్రెస్ దేనిని చెప్పారు . బీసీలకు విద్య ఉద్యోగ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు అమలుపరిచే విధంగా బిజెపి శ్రేణులు కృషి చేయాలని చెప్పారు. మంత్రి పదవిపై ఉన్న జాస ప్రజలపై లేదనడం విడ్డూరంగా ఉందని వాస్తవాలను చూస్తూ ఇలా మాట్లాడడం సరికాదని. శ్రీ రాజగోపాల్ రెడ్డి గారికి మంత్రి పదవి వస్తే నియోజకవర్గం అన్ని రంగాలలో మరింత అభివృద్ధి చెంది మెరుగైన మౌలిక వసతులు పేద ప్రజల సంక్షేమం విద్య వైద్యం ఉద్యోగం రైతాంగ కూలీలసంక్షేమం కొరకు కృషి చేస్తున్నారని చెప్పారు. బిజెపి నాయకులు శ్రీ గంగిడి మనోహర్ రెడ్డి వాస్తవాలను మాట్లాడడం మంచిదని ఈ సందర్భంగా చెప్పారు. నియోజకవర్గ వ్యాప్తంగా వేసవి కాలంలో మంచినీటి అద్దడిని అరికట్టడం కోసం తన సొంత నిధులతో గ్రామ గ్రామాన మంచినీటి బోర్లు వేయించి ప్రజలకు దాహార్తి తీర్చే విధంగా కృషి చేస్తున్నారని ఇది గమనించి మాట్లాడడం మంచిదని ఈ సందర్భంగా చెప్పారు.

నియోజకవర్గంలో విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం శ్రీశైలం ఎస్ఎల్బీసీ స్వరంగం ద్వారా మునుగోడు నియోజకవర్గాన్ని



సస్యశ్యామలం చేసే దిశగా ఎమ్మెల్యే గారు కృషి చేస్తున్నారని వైద్య రంగాన్ని విద్యారంగాన్ని రహదారుల వ్యవస్థను పోడు భూముల సమస్య పరిష్కరించే విధంగా అధికారులతో రివ్యూ చేస్తూ పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నారని. ప్రతి విషయాన్ని ప్రభుత్వం దృష్టికి గౌరవ శ్రీ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ప్రత్యేకమైన నిధులతో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పరిచే దిశగా పనిచేస్తున్నారని విమర్శలుమాని అభివృద్ధికి కృషి చేయడం మంచిదని ఈ సందర్భంగా డిసిసి ఉపాధ్యక్షులు మందు గుల బాలకృష్ణ మాట్లాడుతూ చెప్పారు. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎం డి అక్బర్ అలీ మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ కాంగ్రెస్ జిల్లా నాయకులు కుక్కల నరసింహ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఘనం అంజయ్య. రాతు పల్లి యాదయ్య యూత్ కాంగ్రెస్ మండల సెక్రెటరీలు ఉప్పల నాగరాజు కొండ నవీన్ గౌడ్ ఈద శంకరయ్య మాజీ గ్రామ అధ్యక్షులు చిలువేరు కృష్ణ చిలువేరు అంజయ్య గుండమల మల్లేష్ సింగం కృష్ణ రేవనపల్లి గోపాలు చిలువేరు నరసింహ ఈసం బన్నీ వలిగొండ మాధవులు బానోత్ కిరణ్. గణేష్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

**వలిగొండ ఏప్రిల్ 3 (వార్తా వేదిక సూర్య):** అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి సుద్దాల సాయికుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజులు అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను కాపాడాలని పోరాటం చేస్తున్న విద్యార్థులపై లాఠీ చార్జిని నిరసిస్తూ వామపక్ష విద్యార్థి, యువజన సంఘాలు చలో సెక్రటేరియట్ పిలుపులో భాగంగా బయలుదేరుతున్న వారిని పోలీసులు తెల్లవారుజామున అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నాం అని వారన్నారు.

హెచ్ సి యు భూముల అమ్మడాన్ని వెంటనే ఆపాలని, విద్యార్థులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తు వేసి వారిని జైలు నుండి విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. విద్యార్థులపై లాఠీ చార్జి చేసిన పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలని వారన్నారు. ప్రభుత్వానికి ఆదాయం లేకపోతే ప్రత్యామ్నాయ మార్గాలు చూడాలని, భూములు అమ్మడం సరికాదని వారు అన్నారు. రాష్ట్రంలో యువతకు, నిరుద్యోగులకు నూతన పరిశ్రమల నెలకొల్పి ఉపాధి అవకాశాలు కల్పించాలని వారు ఈ సందర్భంగా కోరారు. ప్రభుత్వం ప్రత్యామ్నాయ పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేయడం వలన టాక్స్‌ల రూపంలో ఆదాయం సమకూరుతుందని, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కలుగు తాయని వారన్నారు. అరెస్టు అయిన వారితో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి మైసొల్ల నరేందర్ ఉన్నారు.



# రాజీవ్ యువ వికాస్ పథకానికి దరఖాస్తులు చేసుకోవాలి

**- ఎస్ ఎస్ టి ఆర్థిక అక్షరాస్యత కేంద్రం మండల కోఆర్డినేటర్ ఎల్లబోయిన విశ్వనాథ్..**

**కీసర, 03 ఏప్రిల్( వార్తా వేదిక సూర్య) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస్ పథకానికి అర్హులందరూ దరఖాస్తులు చేసుకోవాలని ఎస్ ఎస్ టి ఆర్థిక అక్షరాస్యత కేంద్రం (సి ఎఫ్ ఎల్) కీసర మండల కోఆర్డినేటర్ ఎల్లబోయిన విశ్వనాథ్ అన్నారు. గురువారం మండలంలోని తిమ్మాయిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని డి.ధర్మారం గ్రామంలో కీసర ఎస్ ఎస్ టి సి ఎఫ్ ఎల్ ఆధ్వర్యంలో మహిళలకు రాజీవ్ యువ వికాస్ పథకం,ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజీవ్ వికాస్ పథకం ద్వారా అర్హులందరూ లబ్ధి పొందాలన్నారు. సబ్సిడీ రుణాలను బ్యాంకుల ద్వారా పొంది ఆర్థి



కంగా ఎదిగేందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన రాజీవ్ యువ వికాస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనుభవం ఉన్న యూనిట్‌ని ఎంపిక చేసుకొని దరఖాస్తు చేసుకోవాలన్నారు. రేషన్ కార్డు లేని వారు మాత్రమే కొత్త ఆదాయ ధ్రువీకరణ పత్రం అందజేయాలన్నారు. ఈ పథకానికి 2014 తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత జారీ చేసినటువంటి కుల ధ్రువీకరణ పత్రం సరిపోతుందన్నారు.

ఈనెల 14వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఐదేళ్లలో ప్రభుత్వం నుండి ఎలాంటి సబ్సిడీ పొందని వారందరూ దరఖాస్తు చేయడానికి అర్హులేనన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకం ద్వారా లబ్ధి పొంది ఆర్థిక అభివృద్ధి సాధించాలన్నారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నుండి కీసర మండలంలో ఎక్కువ దరఖాస్తులు వచ్చేందుకు ఈ పథకంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. అనంతరం దరఖాస్తు చేసుకునే పత్రాలు అందజేసి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్‌టిసిఎఫ్ ఎల్ కౌన్సిలర్ ఉమామహేశ్వరి, గ్రామ మహిళలు తదితరులు ఉన్నారు.

# పి.హెచ్‌లో ఆశ డే ఆరోగ్య సేవలపై ఉన్నతాధికారుల సమీక్ష

**మోత్కూరు, ఏప్రిల్ 03 (వార్త వేదిక సూర్య):** ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా ప్రసవాలను ప్రోత్సహించవల్సిన న బాధ్యత ఆశ వర్కర్లపై ఉందని జిల్లా ఇమ్మ్యునైజేషన్ అధికారి డాక్టర్ రామకృష్ణ వైద్య ఆరోగ్యశాఖ డిప్యూటీ అధికారి డాక్టర్ యశోద లు అన్నారు. గురువారం నాడు మోత్కూరులో ఆశ"డే కార్యక్రమాన్ని నిర్వహించారు. గర్భిణీ స్త్రీలు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చినప్పుడు నార్మల్ డెలివరీ అయ్యేలా కృషి చేయాలని అన్నారు. అదేవిధంగా ఇమ్మ్యునైజేషన్ ప్రోగ్రాం అమలులో ఇంకా మెరుగుదల అవసరమని, శిశు మరణాలను తగ్గించేందుకు టీకాల కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని సూచించారు. అనంతరం జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలుపై సమీక్ష నిర్వహించి ప్రస్తుత పరిస్థితిని అంచనా వేసి మెరుగుదలకు అవసరమైన పలు సూచనలు చేశారు. ఆసుపత్రిలోని రికార్డులను పరిశీలించి డేటా నిర్వహణపై మార్గ నిర్దేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పి. హెచ్. సి వైద్యాధికారులు డాక్టర్ హేమంత్



, అమరావతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తికి గాయాలు

**ఎదురెదురుగా వస్తున్న ఒక కారు బైక్ ఢీ**

**మోటకొండూరు/వార్తా వేధిక సూర్య :-** ఎదురెదురుగా వస్తున్న ఒక కారు బైక్ ఢీకొని ఒక వ్యక్తికి గాయాలైన ఘటన మోటకొండూరు మండలంలోని ముత్తిరెడ్డి గూడెం గ్రామంలో గురువారం రాత్రి చోటు చేసుకుంది.



స్థానికుల వివరాల ప్రకారం రాయగిరి వైపు నుండి మోత్కూరు వైపు వస్తున్న కారు , మోత్కూరు వైపు నుండి రాయగిరి వైపు వెళ్తున్న బైక్ ముత్తిరెడ్డిగూడెం శ్రీ దుర్గా వైన్స్ వద్ద ఎదురెదురుగా ఢీకొన్నాయి .ఈ ఘటనలో బైక్ పై ఫ్యామిలీ (బార్య, భర్త ఒక కూతురు) ప్రయాణిస్తుండగా బైక్ నడుపుతున్న వ్యక్తికి చెయ్యికి ,కాలికి తీవ్ర గాయాలయ్యాయి ,వెనకాల కూర్చున్న మహిళా కి స్వల్ప గాయాలయ్యాయి.బైక్ పై ఉన్న వారిది సొంత గ్రామం మోత్కూరు దగ్గర పనకబండ గ్రామం కాగా ఉప్పల్ లో నివాసం ఉంటున్నారు.ఆత్మకూర్ ఏం మండలం సర్వేపల్లి గ్రామంలో తమ బంధువుల ఇంట్లో చిన్న ఫంక్షన్ కి హాజరై తిరిగి ఉప్పల్ కి వెళ్తున్న క్రమంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. స్థానికులు అంబులెన్స్ కి సమాచారం అందించడంతో గాయాలైన వారిని అంబులెన్స్‌లో



భువనగిరి ఆసుపత్రికి తరలించారు. కారులో ప్రయాణిస్తున్న వారికి ఎలాంటి ప్రమాదం జరగలేదు, వారిది తిరుమలగిరి దగ్గర ఒక గ్రామంగా స్థానికులు తెలిపారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**వలిగొండ ఏప్రిల్ 3 (వార్తా వేదిక సూర్య):** మండల పరిధిలోని అర్రూరు గ్రామానికి చెందిన మన్యం లింగయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా గురువారం కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించి అనంతరం 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ సుక్క ముత్యాలు, కరుణాకర్, అంజయ్య చారి, ముత్యాలు, శ్రీశైలం, సత్తయ్య, శ్రీనివాస్, నరేష్, సంపత్, లక్ష్మణ్, మర్రి నరసింహ, మొగులయ్య, స్వామి, ఎండి షరీఫ్, ఎలిమినేటి పెంటయ్య, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.






## ఉరుమడ్ల గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి ప్రారంభించిన మార్కెట్ చైర్మన్



**చిట్యాల రూరల్, ఏప్రిల్ 3 (వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నర్రా వినోద - మోహన్ రెడ్డి ప్రారంభించారు

ఈ కార్యక్రమంలో చిట్యాల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనరసింహ. పోలగోని స్వామి ,పలువు బుద్ధుడు, కోనేటి యాదగిరి, జంపాల శ్రీనివాస్, శ్రీను, వెంకన్న మంగమ్మ, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## చిన్నారులను ఆశీర్వదించిన రవన్న..

**నాంపల్లి, ఏప్రిల్ 3 న్యూస్ (వార్త వేదిక సూర్యా):** నాంపల్లి మండల పరిధిలోని పెద్దాపురం గ్రామానికి చెందిన నాంపల్లి సింగిల్ విండో డైరెక్టర్ జెల్లెల కవిత వేలాద్రిల కుమారుడు కుమార్తెల నూతన వస్త్రాలంకరణ కార్యక్రమం నాంపల్లి మండల కేంద్రంలో గల నక్క సునంద ఫంక్షన్ హాల్ లో జరగగా ఈ కార్యక్రమానికి నాంపల్లి మండల రైతు బంధు సమితి మాజీ అధ్యక్షుడు ఏడుదొడ్ల



రవీందర్ రెడ్డి గారు హాజరై చిన్నారులను ఆశీర్వచారు. వీరి వెంట బిఆర్ఎస్ నాయకులు జెల్లాల సైదులు, ఒంటెద్దు సత్తి రెడ్డి, సపవత్ సర్దార్, సుదనబోయిన మల్లయ్య,వెలిజాల వెంకటయ్య,వెలిజాల రవి, కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి

### - డిసిసిబి వైస్ చైర్మన్ దయాకర్ రెడ్డి

**చిట్యాల రూరల్, ఏప్రిల్ 3 (వార్త వేదిక సూర్య):** దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో పేదలకు సన్న బియ్యం కంపెనీ చేస్తుందని ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి ఉపాధ్యక్షులు ఏసి రెడ్డి దయాకర్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం రేషన్ షాపుల్లో సన్న



బియ్యం కార్యక్రమం భాగంగా గుండ్రాంపల్లి గ్రామంలో పిసిసిబి వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక రేషన్ డీలర్లు కాంగ్రెస్ నాయకులు పాల్గొని లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది

## రైతులు అప్రమత్తంగా ఉండాలి

### - సింగిల్ విండో చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి

**నాంపల్లి, ఏప్రిల్ 3 (వార్త వేదిక సూర్య):** రానున్న రోజుల్లో వర్షాలు పడే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని నాంపల్లి మండల సింగిల్ విండో చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి అన్నారు గురువారం మండల కేంద్రంలో రైతు సహకార సంఘం కార్యాలయంలో ఆయన అధ్యక్షతన నిర్వహించిన ధాన్యం కొనుగోలు , కొనుగోలు సెంటర్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా దాన్యం కొనుగోలు కేంద్రాలను త్వరలో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు అదేవిధంగా రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకొని మౌలిక వసతులను కల్పించడంలో కృషి చేయాలని



అన్నారు. త్వరలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించనున్నందున రైతులు దళారుల మాటలు నమ్మి మోసపోకుండా దళారులకు ధాన్యం అమ్ముకోవద్దని ఆయన సూచించారు. రైతులు కల్లాల వద్దని ధాన్యం ఆరబెట్టుకుని దాన్యంలో మట్టి పిల్లలు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. మండల వ్యవసాయ అధికారి శివకుమార్, వైస్ చైర్మన్ సత్తయ్య. సంఘ సీఈఓ నితీష్, పాలకవర్గ సభ్యులు ఆదిరెడ్డి సతీష్, థౌర్య, వెంకటరెడ్డి రాంబాబు, సత్యనారాయణ తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఎంబిబిఎస్ పూర్తిచేసుకుని వైద్య పట్టా పొందిన డాక్టర్లు ప్రభుత్వ సర్వీసులో చేరి ప్రజలకు సేవ చేయాలి

- ఎంబీబీఎస్ డిగ్రీ.. మనుషుల ప్రాణాలు నేరుగా నిలబెట్టగలిగే ఆయుధం.
- రాష్ట్ర రోడ్డు భవనాలు సినిమటోగ్రాఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి




**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 3 (వార్త వేదిక సూర్య):** ఎంబిబిఎస్ పూర్తిచేసుకుని వైద్య పట్టా పొందిన డాక్టర్లు ప్రభుత్వ సర్వీస్ లో చేరి ప్రజలకు సేవ చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పిలుపునిచ్చారు.

గురువారం నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాలలో నిర్వహించిన మొదటి బ్యాచ్ వైద్య విద్యార్థుల కాన్వకేషన్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఎంబిబిఎస్ డిగ్రీ కాదని, మనుషుల ప్రాణాలను నేరుగా నిలబెట్టగలిగే ఆయుధమన్నారు. అలాంటి వైద్య వృత్తిని పూర్తిచేసిన డాక్టర్లు ప్రభుత్వ సర్వీసులో చేరి పేద ప్రజలకు సేవ చేసేందుకు ముందుకు రావాలని కోరారు. ఎంతోమంది వైద్యులు పేద ప్రజలకు గొప్ప వైద్య సేవలను అందించి పేరు, ప్రఖ్యాతులు సాధించడమే కాక, పద్మభూషణ్, పద్మవిభూషన్ వంటివి పొందారని, అందులో తెలంగాణ నుండి డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి దేశంలోనే రెండవ అత్యున్నత పురస్కారమైన పద్మవిభూషన్ పొందారని అన్నారు. రోగులకు గౌరవంగా చికిత్స చేయాలని, ప్రతి డాక్టర్ దేవుడితో సమానమని,డబ్బే ధ్యేయంగా కాకుండా, ప్రాణాలు కాపాడటమే ధ్యేయంగా పనిచేయాలని పునరుద్ఘాటించారు.

రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల వైద్య సంక్షేమం కోసం రాజీవ్ చేయూత, 108 అంబులెన్స్ వాహనాలు, రాజీవ్ ఆరోగ్యశ్రీ వంటి పథకాలను అమలు చేస్తున్నదని ,నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో 40 వేల చదరపు అడుగులో క్రిటికల్ కేర్ యూనిట్ ను నిర్మించడం జరిగిందని, ఈనెల 5న దానిని ప్రారంభించనున్నామని, అలాగే కనగల్ పి హెచ్ సి లో గ్లూకోమా పైలెట్ ప్రాజెక్టును ప్రారంభించామని, ప్రభుత్వ వైద్య కళాశాలను 28 ఎకరాలలో నిర్మించడం జరిగిందని తెలిపారు. జిల్లా యంత్రాంగం, ప్రభుత్వ వైద్యుల కృషి వల్ల గత నెల జిల్లా వ్యాప్తంగా సున్నా మాతా మరణాలు ఉన్నాయని, శిశుమరణాల 30% తగ్గాయని, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో లైఫ్ సేవింగ్ కార్యక్రమాలలో భాగంగా ఫోటో తెరఫీ, బేబీ వార్మింగ్ పరికరాల వంటివి ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు.

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి మాట్లాడుతూ ఎం బి బి ఎస్ మనుసుల జీవితాలను కాపాడే అద్భుతమైన కోర్స్ అని అన్నారు. డాక్టర్లు దేవుడితో సమానమని, వైద్య వృత్తి ద్వారా ప్రజలకు మంచి సేవలు అందించవచ్చు అని అన్నారు. నూతనంగా వైద్య విద్య పట్టాలు పొందిన డాక్టర్లు ఎంతోమందికి వైద్య సేవలు అందించాలని, సంఖ్యాపరంగా చూడకుండా ఎంతమంది ప్రాణాలు కాపాడేమో, ఎంత మంచి నాణ్యమైన వైద్య సేవలు అందించామో చూడాలని ప్రివెంటివ్ మెడిసిన్ పై దృష్టి సారించాలని ,అలాగే వైద్య విద్యలో భాగంగా విదేశాలలో పై చదువులు చదివినప్పటికీ తిరిగి భారతదేశానికి నల్గొండ ప్రాంతానికి వచ్చి పని చేయాలని ఆమె పిలుపునిచ్చారు.

వైద్య ఆరోగ్యశాఖ సంచాలకులు ఏ .నరేంద్ర కుమార్, జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీవాణి మాట్లాడారు. ప్రభుత్వ ప్రధానాస్పత్రి సూపరిండెంట్ అరుణ కుమారి పాల్గొన్నారు. అనంతరం మంత్రి, జిల్లా కలెక్టర్లు వైద్య విద్యను పూర్తి చేసుకున్న మొదటి బ్యాచ్ వైద్య విద్యార్థులకు వైద్య పట్టాలను అందజేశారు.

# ఘనంగా దొడ్డి కొమరయ్య జయంతి వేడుకలు

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 3 (వార్త వేదిక సూర్య):** దొడ్డి కొమరయ్య 98వ జయంతి సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం, యాదవ సంఘం, కుల సంఘాలు వివిధ పార్టీల నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్డీవో అశోక్ రెడ్డి హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ, యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు ముచ్చర్ల ఏడుకొండల యాదవ్ లు మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం రైతాంగ పోరాటం చేసిన తొలి అమరుడు దొడ్డి కొమరయ్య నల్లగొండ జిల్లా వాసి అన్నారు .ఇప్పుడు జనగామ జిల్లాలు జన్మస్థలం, వారు తెలంగాణ తొలి అమరుడు, తెలంగాణకు స్ఫూర్తి ప్రదాత కావడం గర్వకారణంగా ఉందని అన్నారు. దద్దు కొమురయ్య జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషదాయకమన్నారు.



ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు ఎల్వి యాదవ్ బిజెపి రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అల్లి సుభాష్ యాదవ్ మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య గారి జయంతిని అధికారికంగా నిర్వహించడం అర్హనీయమే కానీ దాన్ని నాన్ మాత్రం చేయడం ఇది సబబు కాదు ఇప్పటికైనా ఇకనుంచి ఇలాంటి తప్పిదాలు చేయకూడదని ఇకనుంచి ప్రభుత్వాలు కార్యక్రమాన్ని బాధ్యతా యుతంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు వారు మార్గదర్శకులుగా ఈ తెలంగాణకు దిక్సూచిగా ఉన్నటువంటి వారి జయంతి నీ నామ్ మాత్రం చేయడం ఇది సరైన పద్ధతి కాదు అనడం జరిగింది.

ఈ కార్యక్రమంలో బిసి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు వంగూరు నారాయణ యాదవ్ బీసీ మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మామిడి పద్మ యాదవ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు బెల్లి నాగరాజు యాదవ్ బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి వల్ల కీర్తి శ్రీనివాస్ జిల్లాయువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెబోయిన సతీష్ యాదవ్ జిల్లా ఉపాధ్యక్షులు పగిళ్ల కృష్ణ శివ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయ సాధన వారోత్సవాలను జయప్రదం చేయండి : సిఐటియు

**నాంపల్లి, ఏప్రిల్ 3 (వార్త వేదిక సూర్య):** భారత కార్మికోద్యమ నేత కామ్రేడ్ బీటీ రణదీవే వర్ధంతి ఏప్రిల్ 6 నుండి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14 వరకు సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించే సామాజిక న్యాయ సాధన క్యాంపెయిన్ జయప్రదం చేయాలని నాంపల్లి చంద్రమౌళి ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు కార్మిక వర్గానికి ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.



సమాజంలో స్వేచ్ఛ సమానత్వం కుల వివక్షకు, మతోన్మాదానికి వ్యతిరేకంగా ప్రజల హక్కుల కోసం పోరాడిన మహనీయుల వర్ధంతి జయంతుల సందర్భంగా ఏప్రిల్ 6 నుండి 14 వరకు రాష్ట్రవ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో సామాజిక న్యాయ సాధన కార్యక్రమాలు నిర్వహించాలని సిఐటియు రాష్ట్ర కమిటీ నిర్ణయించిందని తెలిపారు.

అందులో భాగంగా నల్గొండ జిల్లాలో అన్ని యూనియన్లు మండల కేంద్రాల్లో ఏప్రిల్ 6 బీటీ రణదీవే వర్ధంతి, 8,910 తేదీల్లో సామాజిక సంఘీభావ పండ్ సేకరణ, 10న విమల రణదీవే జయంతి, 11న మహాత్మా జ్యోతిబాపులే జయంతి, 13న సామాజిక న్యాయసాధన బైక్ ర్యాలీలు,14న అంబేద్కర్ జయంతి కార్యక్రమాలను జయప్రదంగా నిర్వహించాలని కోరారు.

మతోన్మాదం ప్రజల మధ్య విద్వేషాన్ని నింపుతుంది. కార్మిక వర్గంపోరాడి సాధించుకున్న రాజ్యాంగ హక్కులు హరించ బడుతున్నాయి.

కుల వివక్ష బుసలు కొడుతు దళితుల మీద దాడులు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆ మహనీయుల స్ఫూర్తితో మతోన్మాదానికి, కులవ్యక్షకు,కార్పొరేట్లకు దేశ సంపదను దోచిపెట్టే చర్యలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాడాల్సిన బాధ్యతను తీసుకుందని అన్నారు. అందులో భాగంగా జరుగుతున్న సామాజిక న్యాయ సాధన క్యాంపైను జయప్రదం చేయాలని కోరారు.

# సామాజిక న్యాయ సాధన వారోత్సవాలను జయప్రదం చేయండి : సిఐటియు



**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 3 (వార్త వేదిక సూర్య):** భారత కార్మికోద్యమ నేత కామ్రేడ్ బీటీ రణదీవే వర్ధంతి ఏప్రిల్ 6 నుండి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14 వరకు సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించే సామాజిక న్యాయ సాధన క్యాంపెయిన్ జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్య క్షులు చినపాక లక్ష్మీనారాయణ కార్మిక వర్గానికి ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. సమాజంలో స్వేచ్ఛ సమానత్వం కుల వివక్షకు, మతోన్మాదానికి వ్యతిరేకంగా ప్రజల హక్కుల కోసం పోరాడిన మహనీయుల వర్ధంతి జయంతుల సందర్భంగా ఏప్రిల్ 6 నుండి 14 వరకు రాష్ట్రవ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో సామాజిక న్యాయ సాధన కార్యక్రమాలు నిర్వ హించాలని సిఐటియు రాష్ట్ర కమిటీ నిర్ణయించిందని తెలిపారు.

అందులో భాగంగా నల్గొండ జిల్లాలో అన్ని యూనియన్లు మండల కేంద్రాల్లో ఏప్రిల్ 6 బీటీ రణదీవే వర్ధంతి, 8,910 తేదీల్లో సామాజిక సంఘీభావ పండ్ సేకరణ, 10న విమల రణదీవే జయంతి, 11న మహాత్మా జ్యోతిబాపులే జయంతి, 13న సామాజిక న్యాయసాధన బైక్ ర్యాలీలు,14న అంబేద్కర్ జయంతి కార్యక్రమాలను జయప్రదంగా నిర్వహించాలని కోరారు.

# నల్గొండ జిల్లా కేంద్రంలో బీజేవైఎం ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దగ్ధం

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 3 (వార్త వేదిక సూర్య):** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల పైన రేవంత్ రెడ్డి ప్రభుత్వం లాఠీ ఛార్జ్ చేయడాని మరియు నిన్న జరిగిన చలో హెచ్ సి యు కార్యక్రమంలో బీజేవైఎం నాయకుల పట్ల పోలీస్ లు ప్రవర్తన విధానాని భారతీయ జనతా యువమోర్చా వ్యతిరేకిస్తూ గురువారం భారతీయ జనతా యువమోర్చ ఆధ్వర్యంలో బిజెపి నల్గొండ జిల్లా అధ్యక్షులు శ్రీ డాఎం నాగం వర్షిత్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి ఫ్లకార్డులతో సుభాష్ చంద్రబోస్ విగ్రహం వెళ్లి సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మని దగ్ధం చేయడమైనది.

ఈ సందర్బంగా నాగం వర్షిత్ రెడ్డి మాట్లాడుతూ

విశ్వవిద్యాలయం భూములను కాపాడుకోవాలి అదేవిధంగా పర్యావరణాన్ని మూగజీవాలను కాపాడుకోవడానికి ప్రయత్నిస్తున్న అమాయక విద్యార్థులపై లాఠీ చార్జ్ చేయడం పట్ల బాధ్యత వహిస్తూ రేవంత్ రెడ్డి తక్షణమే బహిర్గత క్షమాపణ చెప్పాలి అని బిజెపి డిమాండ్ చేస్తున్నదన్నారు.పర్యావరణానికి హాని కలిగిస్తూ, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని వేలం వేసే ప్రక్రియను వ్యతిరేకిస్తూ ప్రజాస్వామ్య యుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులను పోలీసులు అక్రమ అరెస్టులు చేయడం సిగ్గుచేటన్నారు.అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరన్నారు. విద్యార్థుల పక్షాన నిలిచి పోరాడతామన్నారు.




హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూముల్లో చెట్లను నరికేసి, మూగజీవాలకు ఆవాసాలు లేకుండా చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ దుష్ట వైఖరిని ప్రశ్నిస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్ రెడ్డి ,దిండు భాస్కర్ గౌడ్ , పట్టణ అధ్యక్షులు దుబ్బాక సాయి కిరణ్ బీజేవైఎం జిల్లా కార్యదర్శి గుండెబోయిన శాంతి స్వరూప్, బిజెపి 2 టౌన్ అధ్యక్షులు మిర్యాల వెంకన్న, బీజేవైఎం నాయకులు కొత్త లింగ స్వామి, భరత్, సాయి కుమార్ , వట్టికోటి దుర్గా, కర్నాటి శివ గారు ,బిజెపి నాయకులు పాశం శ్రీనివాస్ రెడ్డి , పక్కీరు మోహన్ రెడ్డి, కాశమ్మ , నవీన్ రెడ్డి , బైరు సత్తయ్య, గోపి జగ్జీవన్, వేమి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కటకం శ్రీధర్, గోగులోతు తార మరియు బీజేవైఎం, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






# సన్న బియ్యం పథకం పేదలకువరం

**- మాజీ ఎంపీపీ వెంకట్ రెడ్డి**

**చౌటుప్పల్, ఏప్రిల్ 3 (వార్త వేదిక సూర్య):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్నబియ్యం పథకం పేదలకు వరమని చౌటుప్పల్ మాజీ ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సూచన మేరకు మండలంలోని తూప్రాన్ పేట గ్రామంలో గురువారం మండల వ్యవసాయ అధికారి, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి ముత్యాల నాగరాజు తో కలిసి తాడూరి వెంకట్ రెడ్డి సన్న బియ్యం పథకమును ప్రారంభించి పేదలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్, తూప్రాన్ పేట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెంచల శ్రీనివాస్, రేషన్ డీలర్ చెంచల చంద్రకళ విష్ణు, చెంచల పెద్ద యాదయ్య, వర్కురి యాదయ్య చీమ్ముల వెంకట్ రెడ్డి, గంధం ఆంజనేయులు, పరిదం శేఖర్, మంటిపల్లి రాజు, పరిదం సురేష్, చెంచల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## చురుకుగా శ్రీ సీతారామచంద్ర స్వామి
# కళ్యాణోత్సవ ఏర్పాట్లు

**చౌటుప్పల్, ఏప్రిల్ 3 (వార్త వేదిక సూర్య):** చౌటుప్పల్ పట్టణంలోని రెండో భద్రాద్రిగా పేరుగాంచిన శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం ఉత్సవం ఏర్పాట్లలో భాగంగా గురువారం దేవాలయంలో మహిళా భక్తులచే తలంబ్రాల వడ్లు వలిచే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళా భక్తులు మాట్లాడుతూ చౌటుప్పల్‌లో రామయ్య కళ్యాణానికి



తలంబ్రాలు వలిచే కార్యక్రమంలో మేమందరము పాల్గొని తలంబ్రాలు తయారు చేయడం మాకెంతో తృప్తినిచ్చిందని, సీతారాముల ఆశీస్సులు మా కుటుంబంపై ఉండాలని, చౌటుప్పల్ పట్టణంలోని ప్రజలందరినీ సుఖశాంతులతో సీతారాములు ఆశీర్వదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లుగా మహిళా భక్తులు ఆనందంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వెన్ రెడ్డి సంధ్య, కడారి కల్పన, డాక్టర్ ఉజ్జీని మంజుల, బొబ్బిళ్ళ సంధ్య, వర్కాల వెన్నెల, కాంశెట్టి శ్రీదేవి, గుర్రం విమలమ్మ, చింతల విజయలక్ష్మి, వర్కాల మంజుల, బొడ్డు నిర్మల, వీసం నిర్మల, గర్దాసు లక్ష్మి, సింగిరెడ్డి రజిత, డాక్టర్ మంచికంటి రాజేశ్వరి, దాచేపల్లి లక్ష్మి, ముటుకులోజు శమంత, ముటుకులోజు నీరజ, సురోజు రాణి, సువర్ణ, లక్ష్మి, దేవాలయ కమిటీ చైర్మన్, ధర్మకర్తలు బొబ్బిళ్ళ మురళి, కామిశెట్టి చంద్రశేఖర్, గుర్రం వెంకటేష్ వరకాల రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వివాహిత మహిళ ఆత్మహత్య

**చౌటుప్పల్,ఏప్రిల్ 3 (వార్త వేదిక సూర్య):**



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని దినేష్ పరిశ్రమలో పనిచేస్తున్న వివాహిత మహిళ గురువారం ఇంట్లో ఉరివేసుకొని మరణించినట్లుగా చౌటుప్పల్ ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్ తెలిపారు. ఇన్స్పెక్టర్ కథనం ప్రకారం శ్రీకాకుళం జిల్లాకు చెందిన కర్ర భారతి (27) తన భర్త వాసుదేవరావు తో కలిసి చౌటుప్పల్ పట్టణంలోని గణేష్ నగర్ లో నివసిస్తూ స్థానిక దివిస్ పరిశ్రమలో పని చేస్తున్నారు. గురువారం ఉదయం దివీస్ కంపెనీలో ఏ షిఫ్ట్ డ్యూటీ కి వెళ్లి మధ్యాహ్నం మూడు గంటలకు ఇంటికి తిరిగి వచ్చిన భారతితో ఇంట్లో ఉన్న భర్త వాసుదేవరావు గొడవ పడటంతో భార్య భారతి మనస్థాపం చెంది తన ఇంట్లో ఉన్న సీలింగ్ ఫ్యాన్ కు చీరతో మెడకు ఉరి వేసుకుని సాయంత్రం నాలుగున్నర గంటలకు ఉరి వేసుకొని చనిపోయినది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లుగా ఇన్స్పెక్టర్ మన్మధకుమార్ తెలిపారు

# కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల హామీ ప్రజలను మోసం చేయడమే

**- బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు మల్లేష్ యాదవ్**



**చౌటుప్పల్,ఏప్రిల్ 3 (వార్త వేదిక సూర్య):** కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన 6 గ్యారంటీల హామీలతో అధికారంలోకి వచ్చి హామీలు హాములు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు చినుకని మల్లేష్ యాదవ్ ఆరోపించారు. గురువారం మండల పరిధిలోని మందోల్లగూడెం (సప్పిడోల్లగూడెం, తూర్పుగూడెం) గ్రామాలలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను నెరవేర్చకపోవడాన్ని నిరసిస్తూ ఆ గ్రామ బిజెపి బూత్ అధ్యక్షులు సప్పిడి ప్రశాంత్ రెడ్డి, నెట్టు అంజయ్య ల ఆధ్వర్యంలో గ్రామ ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కౌన్సిల్ సభ్యులు మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి గ్రామాన బిజెపి ఆధ్వర్యంలో మహిళలకు 2,500, వృద్ధులకు పెన్షన్ 2000 నుండి 4000 పెంపు తదితర 6 గ్యారంటీల పథకాలకు అర్హులైన లబ్ధిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కైరంకొండ అశోక్, మాజీ ఎంపీటీసీ బోయ ఇందిరా సంజీవ, కాయితి ముత్యాలు, దిండు భాస్కర్, ఎం వెంకట్ రెడ్డి, వై సత్తయ్య, ఎస్ మోహన్ రెడ్డి, పి అంజిరెడ్డి, కే లింగస్వామి, పి వెంకట్ రెడ్డి, పి అనిల్ రెడ్డి, వై రాజేష్, ప్రవీణ్, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్యలో అంతర్జాతీయ సదస్సు

## హాజరైన సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ప్రతినిధులు సురేందర్, సిల్మా నాయక్

**అయోధ్య, ఏప్రిల్ 3 (వార్త వేదిక సూర్య):** ఏప్రిల్ ఒకటి నుండి ఐదు వరకు అయోధ్య, సాగర్ కళా కళావతి భవన్ లో జరుగుతున్న అంతర్జాతీయ సదస్సులో మూడవరోజు కార్యక్రమంలో సేవ్ ఎర్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చైర్మన్ డాక్టర్ టి సురేందర్, డైరెక్టర్ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ లకావత్ సిల్మా నాయక్ హాజరయ్యారు. ఈ సదస్సులో సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జల సంరక్షణ, వన సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ, సహజ వనరుల సంరక్షణ వంటి అంశాలపై తాము చేస్తున్న కృషిని వివరించడం జరిగింది. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రం నుండి సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ప్రతినిధులు (స్వచ్ఛంద సేవా విభాగంలో సురేందర్, స్వచ్ఛంద సేవ మరియు ఉత్తమ ఉపాధ్యాయ విభాగంలో సిల్మా) స్వదేశీ భూషణ్ అవార్డులను కార్యక్రమ నిర్వాహకులు సాగర్ కళా ప్రజాపతి ముఖ్య అతిథులు పద్మశ్రీ, డాక్టర్ శ్యామ్ బిహారీ అగర్వాల్, ప్రజాపతి శైలేష్ నర్సింగ్ భాయ్, అమ్రేష్ చాంద్ పాండే తదితరుల చేతుల అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారి వాలంటీర్స్, మిత్రులు, శ్రేయోభిలాషులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సహోద్యోగులు వారికి శుభాభినందనలు, శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.



# జగిని టెక్స్ టైల్స్ వారి "చలివేంద్రం" ప్రారంభం..

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 3 (వార్త వేదిక సూర్య):** జగిని టెక్స్ టైల్స్ మరియు జగిని దంత వైద్య శాల సంయుక్తగా నిర్వహిస్తున్న చలివేం ద్రాన్ని 12 వ బె టాలియన్



ప్రాంగణం నందు కే.వీరయ్య కమాండెంట్ ప్రారంభించారు. కమాండెంట్ మాట్లాడుతు జగిని వెంకన్న సామాజిక సేవల పట్ల,మా ఆఫీస్ ప్రాంగణంలో విజిటర్స్ కూర్చోవటానికి బెంచీలు ఏర్పాటు చేయటం కూడా వారి సేవల గురించి హర్షం



వ్యక్తపరుస్తు అభినందనించారు. జగిని టెక్స్ టైల్స్ అధినేత వెంకన్న మాట్లాడుతు గత పదమూడు సంవత్సరాలనుండి పట్టణ ప్రధాన కూడళ్ళలో పదకొండు చలివేంద్రంలు నిర్వహిస్తున్నమని మరియు ఇతర సామాజిక సేవలు ప్రజలకు అందిస్తున్నామని తెలిపారు. మా జగిని దంత వైద్య శాల ద్వారా పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు చేస్తునమని తెలిపారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ ఆదిత్య, అసిస్టెంట్ కమాండెంట్.వెంకన్న నర్సింగ్, మరియు ఆంజనేయ రెడ్డి, ఆర్ ఐ లు కృష్ణ అర్జున్ రావు,రాజు, యుగంధర్,ప్రవీణ్, RSIలు,నాగరాజు,కృష్ణ మరియు పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్గానిక్ కెమిస్ట్రీలో ఉదరి గణేష్‌కి డాక్టరేట్ పట్టా

**చౌటుప్పల్, ఏప్రిల్ 3 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని తంగడిపల్లి గ్రామానికి చెందిన ఊదరి బజార్ - ముత్తమ్మ కుమారుడు ఉదరి గణేష్ నిరుపేద కుటుంబానికి చెందిన గణేష్ హైదరాబాదులోని ప్రతిష్టాత్మక ఐఐసిటి IICT నుంచి ఆర్గానిక్ ఫంక్షనల్ మెటీరియల్స్ అనే అంశంపై పరిశోధన చేసి నేడు డాక్టరేట్ PH.D ఆర్గానిక్ కెమిస్ట్ పట్టా పొందడం నాకు చాలా సంతోషకరంగా ఉందని భవిష్యత్తులో మరిన్ని పరిశోధనలు చేస్తానని చెప్పారు అభినందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు తల్లిదండ్రులు మాట్లాడుతూ మది నిరుపేద







కెమిస్ట్రీలో హైదరాబాదు హబ్సిగూడ ఆఫీసులో జరిగిన కార్యక్రమంలో డాక్టరేట్ పట్టాను ప్రొఫెసర్ ఎస్పీ సింగ్ చేతుల మీదుగా పట్టాను ఊదర్ గణేష్ అందుకున్నారు ఈ కార్యక్రమంలో ఆ సంస్థ అధ్యాపకులు , తోటి విద్యార్థులు కుటుంబ సభ్యులు గణేష్ ను అభినందించి భవిష్యత్తులో ఉన్నతమైన శిఖరాలు అధిరోహించాలని పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ IICT హబ్సిగూడ క్యాంపస్ లో ఐదు సంవత్సరాలుగా చదువుకొని పాలిమర్స్ మరియు కుటుంబం మేము ఎన్ని ఇబ్బందులు పడిన నా కుమారుడు ఉదరి గణేష్‌కు ఇబ్బంది పడొద్దు అనే ఉద్దేశంతో ఎంత వరకు కైన చదువుకుంటానంటే చదివిపిస్తామని నా కుమారుడు ఊదరి గణేష్ PH.D ఆర్గానిక్ కెమిస్ట్రీ పట్టా పొందడం చాలా సంతోషంగా ఉందన్నారు.

రత్నం ఫౌండేషన్ చైర్మన్ ఊదరి మల్లేష్ గణేష్‌ని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యాపకులు తోటి విద్యార్థులు పాల్గొన్నారు.



# మతిస్థిమితం కోల్పోయిన వృద్ధ మహిళను వారి కుటుంబానికి అప్పగించిన నల్గొండ టూ టౌన్ పోలీసులు

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 3 (వార్త వేదిక సూర్య):** నల్గొండ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మతిస్థిమితం కోల్పోయిన వృద్ధ మహిళ కనబడింది. స్థానికుల సమాచారంతో స్పందించిన పోలీసులు ఆమెను తమ సంరక్షణలోకి తీసుకున్నారు. నల్గొండ టూ టౌన్ ఎస్ఐ సైదులు ప్రాథమిక విచారణలో ఆమె తన కుటుంబ సభ్యుల వివరాలను గుర్తించలేక పోవడంతో సామాజిక మాధ్యమం ద్వారా పోలీసుల కృషి ద్వారా కుటుంబ సభ్యులను గుర్తించి, మహిళను వారికి కుటుంబ సభ్యులకు అప్పగించారు. వారి కుటుంబ సభ్యులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపా రు. ఈ సందర్భంగా నల్లగొండ టూ టౌన్ ఎస్ఐ ఎర్ర సైదులు మాట్లాడుతూ పోలీసులు ప్రజలకు సేవలో అంకితభావంతో పనిచేస్తూ, ఇలాంటి సందర్భాల్లో సహాయం అందించేందుకు ముందుంటారని అన్నారు. ఎవరైనా ఇలాంటి పరిస్థితుల్లో ఉన్న వ్యక్తులను గమనించినట్లయితే, తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఉమా, హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వరావు, సామాజిక కార్యకర్త భీమనపల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య నిర్వహణ సరిగ్గా చేయని పంచాయతీ
# కార్యదర్శిలపై చర్యలు తీసుకుంటాము

**- డిఎల్‌పివో శంకర్ నాయక్**

**నాంపల్లి, ఏప్రిల్ 3 (వార్త వేదిక సూర్య):** గురువారం ఉదయం ఏడు గంటల సమయంలో దేవరకొండ డివిజన్ పంచాయతీ అధికారి జే శంకర్ నాయక్ గారు నాంపల్లి గ్రామాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి గ్రామంలో జరుగుతున్న పారిశుద్ధ్య నిర్వహణను కొన్ని వీధులు తిరిగి పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. తడి చెత్త,పొడి చెత్త వేరు వేరు గా సేకరించాలి అని,ట్రాక్టర్ ట్రాలీ లో రెండు భాగాలు ఏర్పాటు చేసి




తడి,పొడి చెత్తని సేకరించాలి అని సూచించారు. సిబ్బంది ఏలాంటి ఆఫ్రాన్ ధరించకుండా, విజిల్ వాడకుండా హడావుడిగా తుతు మంత్రంగా చెత్త సేకరణ జరుగుతుంది అని ఇలాంటివి మళ్ళీ పునరవృత్తం కాకూడదని పంచాయతీ కార్యదర్శినీ హెచ్చరించారు. ఏ గ్రామంలో అయినా విధులు సరిగా నిర్వహించని కార్యదర్శులపై చర్యలు తప్పవని అన్నారు, ఈ వేసవిలో గ్రామాల్లో అలాటి నీటి ఎద్దడి లేకుండా చూడవలసిన బాధ్యత పంచాయతీ కార్యదర్శి, ప్రత్యేక అధికారికి వుంటుంది అన్నారు.

# ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి

**ఆత్మకూర్ యమ్ ఏప్రిల్ 4 (వార్త వేదిక సూర్య):** మండల కేంద్రంలో తెలంగాణ తొలి అమరుడు కీ.శే. దొడ్డి కొమురయ్య 98వ జయంతి వేడుకలను ఆత్మకూర్ (ఎం) కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడు తు బస్వాములను , పెత్తం దారులను ఏదిరించి వెట్టి చాకిరీ విముక్తి కోసం పోరాడిన గొప్ప వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమం లో ఆత్మకూర్ కురుమ సంఘము అధ్యక్షులు మజ్జిగ రాంబాబు, మండల కురుమ సంఘము అధ్యక్షులు కోరే బిక్షపతి, మాజీ అధ్యక్షులు. కోరే బీరయ్య, కనకయ్య, మజ్జిగ. నర్సయ్య, జిల్లా నాయకులు జెట్ట. యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.






ఏప్రిల్ 2025 లో 3,4,5,6 తేదీలలో న్యూఢిల్లీలోని యశోభూమిలో జరుగుతున్న ఆసియా పసిఫిక్ (AIOS) నేత్ర వైద్యుల సదస్సులో పాల్గొన్న గౌరవ ప్రముఖ నేత్ర వైద్యులు, జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ మరియు కోరుట్ల నేత్ర వైద్యులు డా.సంపత్ కుమార్





# 'జాక్' చాలా రేసీగా ట్విస్టులతో ఎంటర్‌టైనింగ్‌గా ఉంటుంది- సిద్ధు జొన్నలగడ్డ

స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ ప్రస్తుతం బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో 'జాక్ – కొంచెం క్రాక్' అనే చిత్రాన్ని చేస్తున్నారు. ప్రముఖ నిర్మాత బివిఎస్ఎన్ ప్రసాద్ నేతృత్వంలోని అగ్ర నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర ఈ సినిమాను నిర్మిస్తోంది. ఈ సినిమాలో సిద్ధు సరసన వైష్ణవి చైతన్య హీరోయిన్‌గా నటించారు. ఈ మూవీ ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతోంది. ఇప్పటికే రిలీజ్ చేసిన పాటలు, టీజర్ సినిమా మీద పాజిటివ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. ఇక ఈ చిత్రం నుంచి ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. ట్రైలర్‌ను విడుదల చేసిన అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో.. సిద్ధు జొన్నలగడ్డ మాట్లాడుతూ .. 'బొమ్మరిల్లు జాక్ కథను చెప్పినప్పుడే చాలా ఎగ్జైట్ అయ్యాను. ఇది చాలా పెద్ద కథ. పైకి కనిపించేది కాదు.. లోపల చాలా ఉంటుంది. భాస్కర్ జానర్ మార్చడం వల్ల జాక్ చాలా కొత్తగా అనిపిస్తుంది. టిల్లు, టిల్లు స్క్వేర్ కారెక్టరైజేషన్ ఏ మీటర్‌లో ఉంటుందో.. జాక్ అంతకు మించి ఉంటుంది. టిల్లు అనేది కారెక్టరే బేస్డ్ సినిమా అయితే.. జాక్‌లో కారెక్టర్‌తో పాటు అదిరిపోయే కథ కూడా ఉంటుంది. ఇంటర్వెల్‌లో వచ్చే ఛార్మినార్ ఎపిసోడ్ ఇంటర్నేషనల్ లెవెల్లో ఉంటుంది. జాక్ ఐడియానే అద్భుతంగా ఉంటుంది. ఆ ఐడియా నుంచి వచ్చిన సీక్వెన్స్ ఇంకా బాగుంటాయి. భాస్కర్ ఈ సినిమా కోసం దగ్గరదగ్గరగా రెండేళ్లు పని చేశారు. రొటీన్ యాక్షన్ సినిమాలా ఉండదు. చాలా రేసీగా ఉంటుంది. జాక్ అనేది నిజంగానే క్రాక్ లాంటి పాత్ర. చాలా ట్విస్టులు ఉంటాయి. స్క్రీన్ ప్లే అద్భుతంగా ఉంటుంది. ఈ చిత్రం ఏప్రిల్ 10న రాబోతోంది. అందరినీ అలరించేలా మా సినిమా ఉంటుంది' అని అన్నారు. వైష్ణవి చైతన్య మాట్లాడుతూ.. 'బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో పని చేసే అవకాశం రావడం నా అదృష్టం. చిన్నప్పుడు ఆయన పాటలకు వైబ్ అవుతుండే దాన్ని. అలాంటి స్థాయి నుంచి ఈ రోజు ఆయన సినిమాలో నటించడం, ఆయన పాటల్లో కనిపించడమే నా సక్సెస్. సిద్ధు గారు సెట్స్‌లో ఎంతో సపోర్ట్ చేసేవారు. ఆయన సినిమా పట్ల ఎంతో డెడికేటెడ్‌గా, ప్యాషనేట్‌తో ఉంటారు. సెట్స్‌లో ఆయన సీన్లను ఇంప్రోవైజ్ చేసే తీరు చూసి నేను భయపడేదాన్ని. సిద్ధు లాంటి గొప్ప యాక్టర్‌తో నటించడం ఆనందంగా ఉంది. ఆయన్నుంచి నేను చాలా నేర్చుకున్నాను. ట్రైలర్ అందరికీ నచ్చిందని భావిస్తున్నాను. జాక్ సినిమా ఏప్రిల్ 10న రాబోతోంది. ఈ మూవీ అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాను' అని అన్నారు.



# అర్జున్ S/O వైజయంతి'

ఏప్రిల్ 18న 'నందమూరి కళ్యాణ్ రామ్ హైలీ యాంటిసిపేటెడ్ యాక్షన్–ప్యాక్డ్ ఫ్యామిలీ డ్రామా 'అర్జున్ S/O\ వైజయంతి'. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వంలో అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్లపై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మించారు. ఈ సినిమా టీజర్ కు ఇప్పటికే ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఫస్ట్ సింగిల్ 'నాయల్ది' చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. మూవీ టీం దూకుడుగా ప్రమోషన్లు చేస్తోంది.

ఈ సినిమాలో కళ్యాణ్‌రామ్ తల్లిగా విజయశాంతి కీలక పాత్రలో నటిస్తున్నారు. తాజాగా మేకర్స్ సినిమా రిలీజ్ డేట్ ని ప్రకటించారు. ఈ సినిమా ఏప్రిల్ 18న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్ రిలీజ్ కానుంది. ఈ సినిమాకి రాబోయే వేసవి సెలవుల అడ్వాంటేజ్ కానున్నాయి. ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించబోతోంది. రిలీజ్ డేట్ పోస్టర్ లో కళ్యాణ్ రామ్ ను ఇంతకు ముందెన్నడూ చూడని మాస్, యాక్షన్ అవతార్ లో కనిపిస్తున్నారు. తన ఇంటెన్స్ ప్రజెన్స్ సినిమాలోని క్యారెక్టర్ పవర్ ఫుల్ వ్యక్తిత్వాన్ని ప్రజెంట్ చేస్తోంది.

ఈ మూవీ వండర్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందిస్తుందని హామీ ఇస్తుంది, కళ్యాణ్ రామ్ పవర్ ఫుల్ పాత్రలో కనిపిస్తారు. సోహైల్ ఖాన్, సాయి మంజ్రేకర్, శ్రీకాంత్, యానిమల్ పృథ్వీరాజ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.


# 'త్రిబాణధారి బార్బరిక్' నుంచి ఫీల్ గుడ్ సాంగ్

సత్య రాజ్ ప్రధాన పాత్రలో స్టార్ డైరెక్టర్ మారుతి సమర్పకుడిగా విజయపాల్ రెడ్డి అడిదల నిర్మిస్తున్న భారీ చిత్రం 'త్రిబాణధారి బార్బరిక్'. ఈ మూవీకి దర్శకుడు మోహన్ శ్రీవత్స. వానర సెల్యులాయిడ్ బ్యానర్‌పై తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో సత్యరాజ్, సత్యం రాజేష్, వశిష్ట ఎన్ సింహ, సాంచి రాయ్, ఉదయ భాను, క్రాంతి కిరణ్ కీలక పాత్రల్లో



నటిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజ్ చేసిన పాటలు, గ్లింప్స్, టీజర్‌లు అంచనాల్ని పెంచేశాయి. ఇక తాజాగా మరో ఫీల్ గుడ్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. అనగా అనగా కథలా అంటూ సాగే ఈ పాటను టీకేఆర్ కాలేజ్‌లో విద్యార్థుల సమక్షంలో బుధవారం నాడు కాలేజ్ చైర్మన్ తీగల కృష్ణారెడ్డి రిలీజ్ చేశారు. ఈ పాటను కార్తిక్ ఆలపించారు. ఇంఫ్యూజన్ బ్యాండ్ అందించిన హృద్యమైన బాణీ ఎంతో వినసొంపుగా ఉంది. ఇక సనరే రాసిన సాహిత్యంతో తాతయ్య అనే ఎమోషన్, మనవరాలితో తాతయ్యకు ఉండే అనుబంధాన్ని చక్కగా వివరించారు. ఇక పాటను రిలీజ్ చేసిన అనంతరం సత్య రాజ్ మాట్లాడుతూలి .. 'టీకేఆర్ కాలేజ్‌లోని విద్యార్థుల ఉత్సాహం, ఎనర్జీ చూస్తుంటే ఆనందంగా ఉంది. ఇలా పద్నాలుగు వేల మంది విద్యార్థుల సమక్షంలో పాటను రిలీజ్ చేయడం ఆనందంగా ఉంది. మా పాటను విడుదల చేసిన తీగల కృష్ణారెడ్డి గారికి.. ఈ కార్యక్రమానికి సపోర్ట్ చేసిన హరనాథ్ రెడ్డి గారికి, అమర్ నాథ్ రెడ్డి గారికి థాంక్స్. త్రిబాణధారి బార్బరిక్ చిత్రంలోని 'అనగా అనగా కథలా' పాటను రిలీజ్ చేయడం సంతోషంగా ఉంది. ఈ చిత్రం త్వరలోనే ఆడియెన్స్ ముందుకు రాబోతోంది.

అందరూ చూడండి' అని అన్నారు. నిర్మాత విజయ్‌పాల్ రెడ్డి అడిదాల మాట్లాడుతూ...' టీకేఆర్ కాలేజ్‌లో మా పాటను రిలీజ్ చేయడం ఆనందంగా ఉంది. ఈ కార్యక్రమానికి మాకు సహకరించిన టీకేఆర్ కాలేజ్ చైర్మన్ తీగల కృష్ణారెడ్డికి థాంక్స్' అని అన్నారు.



# ' ఓ భామ అయ్యో రామ' టైటిల్ సాంగ్ లిరికల్

సినిమా సినిమాకు డిఫరెంట్ కథలను ఎంచుకుంటూ దూసుకెళుతున్న కథానాయకుడు సుహాస్ తాజాగా నటిస్తున్న రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ 'ఓ భామ అయ్యో రామ'. మలయాళంలో జో అనే చిత్రంతో అందరి హృదయాలను దోచుకున్న నటి మాళవిక మనోజ్ (జో ఫేమ్) ఈ చిత్రంతో తెలుగులో కథానాయికగా పరిచయమవుతోంది. రామ్ గోధల దర్శకుడు. వీ ఆర్ట్స్ పతాకంపై హరీష్ నల్ల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రముఖ కథానాయకుడు రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా ఈ చిత్రాన్ని విడుదల చేయనుంది. వేసవిలో ఎంటర్‌టైన్‌చేయనున్న ఈ చిత్రం టీజర్‌ను ఇటీవల విడుదల చేశారు మేకర్స్. ఈ టీజర్‌కు అనూహ్య స్పందన వస్తుంది. కాగా ఎలాగుండే వాడ్నే ఎలాగా అయిపోయానే... అంటూ సాగే ఈ చిత్రం టైటిల్ సాంగ్ లిరికల్ వీడియోను గురువారం విడుదల చేసింది చిత్రబృందం. ఈటైటిల్ సాంగ్‌కు శ్రీ హర్ష ఈమని సాహిత్యం అందించగా, శరత్ సంతోష్ ఆలపించారు. రథన్ స్వరాలు అందించిన ఈ పాటకు మెయిన్ మాస్టర్ కొరియోగ్రఫీని అందించారు. ఈ సందర్భంగా నిర్మాత హరీష్ మాట్లాడుతూ " ఎంతో యూత్‌ఫుల్‌గా కొనసాగే పాట ఇది. ఈ పాటలో హీరో, హీరోయిన్ ఎనర్జీ ఎంతో ప్లస్ అయ్యే విధంగా ఉంటుంది. పూర్తి ఎంటర్‌టైనింగ్‌గా రాబోతున్న ఈ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ మీ హృదయాలను దోచుకుంటుంది. తప్పకుండా నిర్మాతగా ఓ మంచి సినిమాను ఇవ్వబోతున్నాం అనే నమ్మకం ఉంది అన్నారు.

# 'హెూం టౌన్' వెబ్ సిరీస్ చూస్తే మీ సొంతూరు గుర్తుకువస్తుంది -నటుడు రాజీవ్ కనకాల


ఇంట్రెస్టింగ్ వెబ్ సిరీస్ హెూం టౌన్. మన ఇంటి చుట్టు అల్లుకున్న జ్ఞాపకాలు, బంధాల నేపథ్యంతో ఈ వెబ్ సిరీస్ రూపొందింది. రాజీవ్ కనకాల, ఝాన్సీ, ప్రజ్వల్ యాద్మ, సాయిరామ్, అనీ, అనిరుధ్, జ్యోతి కీలక పాత్రల్లో నటించిన ఈ వెబ్ సిరీస్ కు శ్రీకాంత్ రెడ్డి పల్లే దర్శకత్వం వహించారు. నవీన్ మేడారం, శేఖర్ మేడారం కలిగింది. నవీన్ మేడారం గారు 'హెూం టౌన్' వెబ్ సిరీస్ కు బ్యాక్ బోన్ గా ఉండి నడిపించారు. అలాగే మా డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి పల్లె అందరికీ కనెక్ట్ అయ్యేలా సిరీస్ రూపొందించారు. టెక్నికల్ సైడ్ మంచి క్వాలిటీతో ఈ సిరీస్ తెరకెక్కింది. నాతో పాటు కలిసి నటించిన ఝాన్సీ గారికి ఇతర టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్ చెబుతున్నా అన్నారు.



నిర్మించారు. ఈ నెల 4వ తేదీ నుంచి హెూం టౌన్ వెబ్ సిరీస్ ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్ కు రాబోతోంది. ఈ రోజు మీడియా మిత్రులకు 'హెూం టౌన్' వెబ్ సిరీస్ స్పెషల్ ప్రివ్యూ ప్రదర్శించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో నటుడు రాజీవ్ కనకాల మాట్లాడుతూ – 'హెూం టౌన్' వెబ్ సిరీస్ లో నటించే అవకాశం రావడం సంతోషంగా భావిస్తున్నా. ఈ సిరీస్ ను బిగ్ స్క్రీన్ మీద మీతో పాటే నేనూ చూస్తున్నా. మిగతా ఎపిసోడ్స్ మరింత ఇంట్రెస్టింగ్ గా ఉంటాయి. ఈ ప్రివ్యూ చూసిన వారిలో కొందరికి తమ సొంత ఊరు, మరికొందరికి తమ గత జ్ఞాపకాలు గుర్తుకు వచ్చి ఉంటాయి. ఈ సిరీస్ లో పిల్లల అల్లరి చూస్తుంటే 35 ఏళ్లు వెనక్కి వెళ్లిన ఫీలింగ్ నిర్మాత నవీన్ మేడారం మాట్లాడుతూ– 90'%o% ఎ మిడిల్ క్లాస్ బయోపిక్ తర్వాత మా సంస్థలో చేసిన వెబ్ సిరీస్ 'హెూం టౌన్'. 90'%o% ఎ మిడిల్ క్లాస్ బయోపిక్ లో ఆ ముగ్గురు పిల్లలు ఓవర్ నైట్ స్టార్స్ ఎలా అయ్యారో 'హెూం టౌన్' సిరీస్ రిలీజ్ తర్వాత కూడా ఇక్కడున్న ఈ ముగ్గురు పిల్లలకు కూడా అలాంటి గుర్తింపు వస్తుంది. ఈ సిరీస్ ను చేసే అవకాశం ఇచ్చిన ఆహా ఓటీటీకి థ్యాంక్స్. 'హెూం టౌన్' ప్రొడ్యూస్ చేయడంలో దేవ్ దీప్ గాంధీ కుండు సినిమాటోగ్రాఫీ, సురేష్ బొబ్బిలి మ్యూజిక్..ఇలా నా టెక్నికల్ టీమ్ అంతా ఎంతో సపోర్ట్ చేశారు. 'హెూం టౌన్' మా ఎంఎన్ ఓపీ బ్యానర్ కు మంచి పేరు తీసుకొస్తుందని ఆశిస్తున్నా అన్నారు.

# ఆ సమయంలో అసౌకర్యంగా భావించా : అనుప్రియ

పోటుగాడు, పాఠశాల వంటి టాలీవుడ్ మూవీస్ తో బాలీవుడ్ నటి అనుప్రియ గోయెంకా మంచి గుర్తింపు తెచ్చుకున్న విషయం తెలిసిందే. అదే సమయంలో బీటౌన్ లో టైగర్, పద్మావత్, పాంచాలి, అసుర్, ఆశ్రమ్ ప్రాజెక్టులతో ఆడియన్స్ ను తెగ మెప్పించిన అమ్మడు.. ఇప్పుడు బిజీ బిజీగా గడుపుతుందనే చెప్పాలి. అయితే రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో ఇంటిమేట్ సీన్ షూటింగ్ లో జరిగిన అనుభవాన్ని షేర్ చేసుకుంది అనుప్రియ. ఆ సీన్ డిమాండ్ చేయకపోయినా సదరు నటుడు తనతో కావాలనే అసభ్యకరంగా బిహేవ్ చేశారని వాపోయిన ఆమె.. పూర్తి వివరాలు మాత్రం బయటపెట్టలేదు. కేవలం తన బాధను పంచుకుంది! "ఇంటిమేట్ సీన్ షూట్ చేయడానికి మేకర్స్ అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. సదరు సీన్ లో నా శరీరంపై అసౌకర్యమైన దుస్తులు ఉన్నాయి. చిత్రీకరణ సమయంలో సీన్ కోసం నా నడుము పట్టుకుని కిస్ చేస్తేనే సరిపోతుంది. మేకర్స్ రాసుకున్న స్క్రిప్ట్ లో కూడా ఉంది. కానీ ఆ యాక్టర్ మాత్రం కాస్త అతిగా ప్రవర్తించాడు" అని చెప్పింది. "నడుముపై కాకుండా మరో చోట చేయి వేశాడు. అప్పుడు చాలా బాధపడ్డాను. నేను ఎందుకు అలా చేస్తున్నావని అడగొచ్చు. కానీ నేను అలా చేయలేదు. ఒకవేళ అడిగినా పొరపాటులో జరిగిందని చెబుతాడు. అందుకే ఊరుకున్నా. ఏం తిట్టలేదు. ఆ తర్వాత టేక్ లో మాత్రం అలా చేయొద్దని చెప్పాను" అని తెలిపింది. నేను మాత్రం కంట్రోల్ చేసుకున్నాను. నిజానికి అలా జరగకూడదు. చాలా అసౌకర్యంగా భావించాను.



# పూనమ్ కౌర్ 'శక్తి ఔర్ సంస్కృతి'

పలు సినిమాలలో నటించి తెలుగు ప్రేక్షకులకు చేరువైన ప్రముఖ నటి పూనమ్ కౌర్, డిజిటల్ వేదికగానూ ఓ వినూత్న కార్యక్రమంతో అలరించానికి సిద్ధమవుతున్నారు. 'శక్తి ఔర్ సంస్కృతి' పేరుతో ప్రసారం కానున్న కార్యక్రమానికి పూనమ్ కౌర్ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నారు. స్త్రీ శక్తిని, భారతదేశ సంస్కృతిని గౌరవిస్తూ.. ఈ తరంలో స్ఫూర్తి నింపేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించడం విశేషం. 'శక్తి ఔర్ సంస్కృతి' లాంటి గొప్ప కార్యక్రమానికి పూనమ్ కౌర్ శ్రీకారం చుట్టడం పట్ల తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అభినందనలు తెలిపారు. బుధవారం జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా 'శక్తి ఔర్ సంస్కృతి' యొక్క లోగో ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలకు సాధికారత కల్పించడం, సంస్కృతిని కాపాడుకోవడం మన బాధ్యత అని గుర్తు చేశారు. 'శక్తి ఔర్ సంస్కృతి' లాంటి కార్యక్రమాలు అందుకు దోహదపడతాయని జిష్ణుదేవ్ వర్మ అన్నారు.






## జై భీమ్ జై సంవిధాన్ మండల కో-ఆర్డినేటర్ అనిల్



**మోత్కూరు: ఏప్రిల్ 03 (వార్త వేదిక సూర్య):** కాంగ్రెస్ పార్టీ త్వరలో చేపట్టనున్న రాజ్యాంగ పరిరక్షణ కొరకై జై బీమ్-జై సంచి దాన్ మండల కో.ఆర్డినేటర్ గా మోత్కూరు పట్టణానికి సుంకిశాల అనిల్ ను నియమిస్తున్నట్లు సూర్యాపేట డి.సి.సి.అధ్యక్షుడు, రాష్ట్ర రైతు కమీషన్ సభ్యులు చెవిటి వెంకన్న తెలిపారు.ఈ మేరకు అనిల్ కు గురువారం నియామక పత్రాన్ని అందజేశారు.తన నియమానికి సహకరించిన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ కు అనిల్ కృతజ్ఞతలు తెలిపారు.

## నా భూమిని ఇప్పించి, రక్షణ కల్పించండి

**వలిగొండ ఏప్రిల్ 3 (వార్తా వేదిక సూర్య):** తన భర్త పేరు మీద ఉన్న 11 ఎకరాల భూమిని వృద్ధాప్యంలో తోడుగా ఉంటానని నమ్మబలికి గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేసుకుని నేడు వృద్ధాప్యంలో ఉన్న తన బాగోగులు పట్టించుకోకుండా వేధిస్తున్న వ్యక్తి పైన చర్య తీసుకుని భూమిని ఇప్పించి, తనకు రక్షణ కల్పించాలని కోరుతూ మండల పరిధిలోని వెలువర్తి



గ్రామానికి చెందిన కాట తెరాజమ్మ గురువారం స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన భర్తను మోసపూరిత ఉద్దేశంతో భూమిని రిజిస్ట్రేషన్ చేసుకొని 18 సంవత్సరాల కాలంగా తన బాగోగులను చూసుకోకుండా క్యాన్సర్ బారిన పడిన తనకు వైద్య ఖర్చులు ఇవ్వకుండా తన అల్లుడు పసల చిన్నప్ప వేదనకు గురి చేస్తున్నాడని, ఇట్టి భూమిని అడగగా ఇతరులకు భూమిని అమ్మ చూపుతున్నాడని, స్థానిక తహసీల్దారు చర్య తీసుకొని అట్టి భూమిని ఇతరులకు రిజిస్ట్రేషన్ చేయకుండా నిలుపుదల చేయాలని ఆమె వేడుకున్నారు.

## ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్‌ని మర్యాదపూర్వం కలిసి వినతి పత్రం అందజేసిన ఎస్కే బడేసాబ్

**నారాయణపురం ఏప్రిల్ 03(వార్త వేదిక సూర్య):**
తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ ని హైదరాబాదులో నీ వారి నివాసంలో తుర్క కాశ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్ కే బడేసాబ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువ కప్పి ఘనంగా సత్కరించి పూల బొకె అందచేసి రంజాన్ శుభాకాంక్షలు తెలియచేశారు.



అనంతరం ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ కి కార్మికుల సమస్యల పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ సానుకూలంగా స్పందించి తుర్కకాశ కార్మికుల సమస్యలపై రాబోయే చట్ట సభలలో నా గొంతు వినిపిస్తానని అదేవిధంగా ప్రతి సమస్య పరిష్కారం అయ్యే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అనుముల రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇవ్వడం జరిగింది. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ కి తుర్కకాశ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్కే బడేసాబ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## యెల్లంల సంజీవ రెడ్డి ఆర్థిక సహకారంతో మృతుని కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేత

**మోటకొండూరు,ఏప్రిల్ 3(వార్త వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా మూటకొండూర్ మండలం కాటేపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన శివరాత్రి రాములు కుటుంబానికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు యెల్లంల సంజీవరెడ్డి ఆర్థిక సహకారంతో 50 కేజీ ల బియ్యాన్ని గ్రామ శాఖ అధ్యక్షులు పడమటి రామ్ రెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు రాములు కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో



ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు శివరాత్రి మత్స్యగిరి, మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంధమల్ల నరసింహ .అనంతుల సతీష్ రెడ్డి . పల్లపు కమలాకర్ . ఎమ్మే కృష్ణ . మెహనజ్ .పల్లపు కుమార్ .గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ శివరాత్రి వెంకటేష్. కొడదల దేవేందర్ .మేకల జైపాల్ రెడ్డి. వరికుప్పల లక్ష్మయ్య. నాయకులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత సన్న బియ్యం పంపిణీ పథకం ప్రారంభం

### - భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 3(వార్త వేదిక సూర్య):**
పేదల సంక్షేమం కోసం దేశంలోనే మొదటిసారిగా తెలంగాణలో సన్న బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టడం చారిత్రాత్మక నిర్ణయం అని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు . గురువారం భూదాన్ పోచంపల్లిలో తెలంగాణ ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా అందజేస్తున్న ఉచిత సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ఆయన ప్రారంభించారు. పోచంపల్లికి చెందిన 42 మందికి 16 లక్షల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు ఆయన పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోచంపల్లి మున్సిపల్ పరిధిలో 13వేల కుటుం బాలకు లబ్ధి చేకూరు తుందని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేయడమే లక్ష్యమని తెలిపారు. మహిళల కోసం ఫ్రీ బస్సు ఉచిత కరెంటు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు మొదలైన పథకాలన్నీ మహిళల కోసమే ఈ ప్రభుత్వం చేపట్టిందని కొనియాడారు.

ఈ నెలలో రేషన్ కార్డులు, రాజీవ్ యువ వికాసం తదితర పథకాల ద్వారా అర్హులకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. పేదలందరూ సంతోషంగా కడుపు నిండా తినాలని సంకల్పం ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.

ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డివో శేఖర్ రెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ నాగేశ్వరరావు , ఆర్ ఐ వెంకట్ రెడ్డి , మండల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్ , భారత లవ కుమార్, జిల్లా నాయకులు తడక వెంకటేష్, కళ్లెం రాఘవరెడ్డి, మర్రి



నర్సింహారెడ్డి, సామ మధుసూదన్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి, నాయకులు కొట్టం కరుణాకర్ రెడ్డి , గునిగంటి వెంకటేష్, ఏర్పుల శ్రీనివాస్, కనుమొని శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకం కోసం అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలి

### మోటకొండూరు ఎంపీడీవో ఇందిరా

**మోటకొండూరు/ వార్తా వేధిక సూర్య:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రాజీవ్ యువ వికాసం పథకం కోరకు ఎస్సి, ఎస్టి, బీసీ,ఈ బి సి,ఈ డబ్లు ఎస్‌కి చెందిన వారు ఆన్లైన్‌లో tgobmms.cgg.gov.in పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవాలనీ మోటకొండూరు ఎంపిడివో ఇందిరా ఓ ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దరఖాస్తు దారులు 2014 తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత జారీ చేసిన కుల ధృవీకరణ పత్రం కూడా సరిపోతుంది .ఈ సంవత్సరం, కొత్తది అవసరం లేదనీ, రేషన్ కార్డు(ఆహార భద్రత కార్డ్ ) ఉన్న వారు ఆదాయ ధ్రువీకరణ పత్రం ప్రస్తుత సంవత్సరంది అవసరం లేదనీ,రేషన్ కార్డు లేని వారు మాత్రమే కొత్త ఆదాయ ధ్రువీకరణ పత్రం



తీసుకొవాలి. వార్షిక ఆదాయం రూ. 1,50,000 లు కలిగి ఉండాలని తెలిపారు.మీకు స్వీయ అనుభవం, పరిజ్ఞానం ఉన్న యూనిట్ నే ఎంపిక చేసుకోవాలని సూచించారు.మంజూరి అయిన యూనిట్ కాస్ట్ లో 80 శాతం యూనిట్ సామాగ్రి ఇచ్చే సప్లయర్ కు బ్యాంకు చెక్ ఇస్తారు.మిగిలిన 20% అమౌంట్ యూనిట్ పెట్టిన తరువాత సామాగ్రి సప్లయ్ దారుడికి చెక్ ఇస్తారు. లబ్ధిదారుడుకి యూనిట్ గ్రౌండింగ్ కోసం అమౌంట్ చెక్ యివ్వడం ఉండదని అన్నారు.కుటుంబంలో ఒకరికి మాత్రమే స్వయం ఉపాధిపథకం మంజూరి చేస్తారనీ దరఖాస్తు కోసం చివరి తేది ఈ నెల 14వ తేదీ వరకు ఉంది కాబట్టి అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అలాగే ఆన్లైన్ దరఖాస్తు తర్వాత ఆన్లైన్ దరఖాస్తుతో పాటు ఆధార్, రేషన్ కార్డ్స్, ఫోటో, క్యాస్ట్ సర్టిఫికెట్, యూనిట్‌కి సంబందించిన పత్రాలు, భూమి పట్టా పట్ట లాంటి డాక్యుమెంట్లు ఎంపీడీవో కార్యాలయంలో అందజేయాలని అన్నారు.

## ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు

**రామన్నపేట, ఏప్రిల్ 3(వార్త వేదిక సూర్య):**
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 98వ జయంతి వేడుకలను రామన్నపేట పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా దొడ్డి కొమురయ్య విగ్ర కమిటీ అధ్యక్షులు మిర్యాల మల్లేష్ మాట్లాడుతూ భూమికోసం ఇన్ భుక్తి కోసం మాతృదేశ విముక్తి కోసం ఆనాడు జరిగిన తెలంగాణ రైతాంగ సాయిధ పోరాటంలో దొ డ్డి కొమురయ్య గారు పాల్గొని విస్నూర్ దొర రామచంద్ర రెడ్డి గారి అరాచకాలను ఎండగడుతూ ఆనాడు కమ్యూనిస్టు లు స్థాపించిన గుప్త దళం లో చేరి నిజాం నిరంకుశ పాలనకు



వ్యతిరేకంగా పోరాడి అమరుడైనరని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు వనం చంద్రశేఖర్, పెద్దకుర్మ మోటే లక్ష్మణ్, మాజీ ఎంపిటిసి గొరిగే నరసింహ, గొరిగే బీరప్ప, మోటే రమేష్, మోటే మధు,జమ్మి నరేష్, గొరిగే అంజయ్య, మోటే శ్రీను, గొరిగే బక్కులు,మోటే మహేష్, మోటే రాజు, వల్లూరి ఐలయ్య, ఎర్ర లక్ష్మణ్,బండ నరేష్, మోటే సైదులు, జమ్మి రాములు, మోటే గణేష్, బండ మత్స్యగిరి,గొరిగే వీరేష్ నాయకులు బుడ్డ లింగస్వామి, బుడ్డ నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## హెచ్.సి.యు.లో లాఠీచార్జి చేయడాన్ని నిరసిస్తూ బి.ఆర్.ఎస్.వి.ఆధ్వర్యంలో సి.ఎం.దిష్టిబొమ్మను దగ్ధం

**మోత్కూరు, ఏప్రిల్ 03 ( వార్త వేదిక సూర్య):**
హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఉన్నా 400 ఎకరాల భూమిని ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టడాన్ని నిరసిస్తూ బి. ఆర్. ఎస్. వి ఆధ్వర్యంలో గురువారం నాడు మోత్కూరులో శ్రీకాంత్ చౌరస్తా ( చేరువుకట్ట) వద్ద సీ.ఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పలువురు బి.ఆర్.ఎస్వీ నాయకులు మాట్లాడుతూ హెచ్.సి.యు. భూములను ప్రైవేటు వ్యక్తులకు ప్రభుత్వం అమ్మకాన్ని నిరసిస్తూ శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జీ చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్. ఎస్.వి.నాయకులు జంగ శివ, జిట్ట సాయికుమార్, గనగాని రాజేష్, పబ్బు ప్రవీణ్, దాసరి నరేష్, చేతరాశి వెంకన్న, దాసరి నవీన్ కుమార్, కూరెళ్ళ



రమేష్, చుక్క అశోక్, అన్నందాసు విద్యాసాగర్, తదితరులు పాల్గొన్నగా వీరికి మద్దతుగా బి.ఆర్.ఎస్.మున్సిపల్ శాఖ



అధ్యక్షులు. జంగ శ్రీను, జిల్లా నాయకులు మర్రి అనిల్ కుమార్, బందెల శ్రీను పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య సేవలు చిరస్మరణీయం


**మోత్కూరు, ఏప్రిల్ 03 (వార్త వేదిక సూర్య):**
బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం కృషి



చేసిన బహుజన బిడ్డ దొడ్డి కొమురయ్య సేవలు చిరస్మరణీయమని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారం నాడు దొడ్డి కొమురయ్య 98వ, జయంతి సందర్భంగా మోత్కూరులో ఆయన విగ్రహానికి బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వ ర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పిం చారు. ఈసందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ 19వ, శతాబ్దంలో నాడు భూస్వాములు, పెత్తం దారులు పేద ప్రజలతో వెట్టిచాకిరి చేయించుకొని వారి ఆరాచాలకు చేస్తున్న తరుణంలో ఎదురొడ్డి పేదల పక్షాన పోరాడిన గొప్ప వ్యక్తి దొడ్డి కొమురయ్య అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి మండల అధ్యక్షులు శివార్ల శ్రీనివాస్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు నిలిగొండ మత్స్య గిరి స్థానిక నాయకులు అన్నెపు వెంకట్, యానాల దామోదర్ రెడ్డి గొడిశాల రమేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబ సభ్యులకి పరామర్శ, ఆర్థిక సహాయం

**మోటకొండూరు, ఏప్రిల్ 3(వార్త వేదిక సూర్య):**
మోటకొండూరు మండలంలోని అమ్మనబోలులో ఆనారోగ్యంతో మరణించిన బండి లక్ష్మీ నర్సమ్మ అకాల మరణానికి చింతిస్తూ ఆలేరు సింగిల్ విండో డైరెక్టర్ బీస కృష్ణం రాజు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారి కుమారులు బండి నరసింహులు, జాంగిర్,రమేష్, వెంకటేష్,కిషన్ లను పరామర్శించి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బీస బిక్షపతి, మోటకొండూరు మండల సెక్రటరీ



జనరల్ ఎర్ర మల్లేష్,ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ నాయని రామచంద్రారెడ్డి,పోలేపల్లి స్వామి,బబ్బురి సత్యనారాయణ, ఎగమాటి వెంకటరెడ్డి, రామల్ల రాంచందర్,శిగ స్వామి,చొప్పరి ఉప్పలయ్య,తోట్టే కృష్ణ, కొరుటూరి ఆంజనేయులు, క్యాసగల్లలక్ష్మణ్, కరుణాకర్, మామిడి మల్లయ్య,కొలిపాక సత్తయ్య,బండి హుస్సేన్,సాయికుమార్, బాణపురం ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**